

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ముఖ్యమంత్రి జగన్ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సర్పంచుల నిధులు, విధులు లాక్కొని వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. జగన్ పాలనా అంతం కావాలని వైసిపి సర్పంచులే అంటున్నారు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



## రోజులు లెక్కపెట్టుకోండి..

### రౌడీలు, గూండాలకు చంద్రబాబు హెచ్చరిక

- వైసిపి జెండా పీకేసి టిడిపి జెండా పట్టుకోండి
- వలంటీర్లు సైకో సిఎం కోసం ఎలా పనిచేస్తారు?
- జగన్ సమాజానికే ప్రమాదకరం
- జగన్ పొగరు తగ్గించాలి
- విజయవాడలో ఫ్యాక్షన్ రాజకీయాలు సాగనివ్వం

గూండా, రౌడీ అనుకునేవాళ్లంతా రోజులు లెక్క పెట్టుకోమని హెచ్చరిస్తున్నా, దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేసి నవారిని ఎవరినీ వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తాం అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కేసులు పెట్టి ఏంపీక్కుంటారు. నాపైన కూడా చాలాకేసులు పెట్టాడు.. ఇంకా పెడుతు న్నాడు. పెడితే పెట్టుకోమంటున్నా, పీక్కుంటూనే ఉండమంటున్నా, నాకు IIIలో

## రెడ్డి సోదరులూ... ఆలోచించండి

### టిడిపి, వైసీపీ హయాంలో పరిస్థితిపై బేరీజు వేసుకోవాలని లోకేష్ విజ్ఞప్తి

- జగన్ పాలనలో రెడ్డి సామాజికవర్గీయులూ బాధితులే
- రెడ్డి కార్పొరేషన్ కు దామాషా ప్రకారం నిధుల కేటాయింపు
- రాష్ట్రాభివృద్ధికి రెడ్డి సోదరులంతా కలసికట్టుగా ముందుకు రావాలి
- రెడ్డి సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి

రెడ్డి సామాజికవర్గం ప్రతినిధులంతా టీడీపీ హయాంలో ఏం జరిగింది? వైసీపీ హయాంలో ఏం జరుగుతుంది? అనేది ఆలోచించాలి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ఏనాడూ రాష్ట్ర పరువును దిగజార్చలేదు. చంద్రబాబు చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆయన కొనసాగించారు. కానీ జగన్ రాష్ట్ర పరువును దిగజార్చాడు. రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడు అని లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి IVలో



## రోడ్‌షోలో జనజాతర

విజయవాడ - మచిలీపట్నం రహదారి పసుపుమయం - మహిళలు మంగళహారతులు - చంద్రన్నకు నీరాజనం పట్టిన యువత - గూడూరు జంక్షన్‌లో ఉద్రిక్తత IVలో



## 175 నియోజకవర్గాల్లోనూ టిడిపి గెలుస్తుంది

- చంద్రబాబు వెల్లడి -

- 5 కోట్లమంది ప్రజలు చైతన్యవంతులు కావాలి
- వైసీపీ పోతేనే రాష్ట్రానికి భవిష్యత్
- ప్రజలందరి కోసం రూ. 2 లక్షల కోట్లు నొక్కుడు, జగన్ ఒక్కడే రూ.2 లక్షల కోట్లు బొక్కుడు
- అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి
- అర్ధరాత్రి సభలోనూ అశేష జనవాహిని

రానున్న ఎన్నికల్లో పులివెందుల తో సహా రాష్ట్రంలోని 175 స్థానాల్లో టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. జగన్ పని అయిపోయింది. వైసీపీకి VIIలో

## సింగిల్ సింహం స్టిక్కర్లు అంటించుకుంటోంది



V,VIలో



## పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్

- చంద్రబాబు నాయుడు

- జగన్ పాలన అంతమవ్వాలని వైసీపీ సర్పంచులే అంటున్నారు
- టీడీపీ అధికారంలోకి వస్తేనే సర్పంచ్‌లకు పూర్వ వైభవం
- జగన్ పాలనపై వైసీపీ ఎమ్మెల్యేల్లోనే తిరుగుబాటు మొదలైంది
- వలంటీర్లకు టిడిపి వ్యతిరేకం కాదు



ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, సర్పంచ్‌ల నిధులు, విధులు లాక్కుని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సర్పంచ్‌లతో చంద్రబాబు IIIలో

చైతన్యరథం

# రాయలచెరువులో పోటెత్తిన జనసంద్రం!

## తాడిపత్రిలో రెండోరోజు ఉత్సాహంగా యువగళం - నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనున్న యువగళం



తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో వరుసగా రెండోరోజు కూడా యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 68వరోజు బుధవారం పసలూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. మండుటెండలో సైతం జనం యువనేతను కలిసేందుకు పోటీపడ్డారు. రోడ్లవెంట గంటలతరబడి యువనేత కోసం వేచిచూశారు. సాయంత్రం భోజన విరామానంతరం రాయల చెరువు



చేరుకున్న యువనేతకు వేలాదిమంది ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రోడ్ల పైకి వచ్చారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగారు. యువనేత రాకతో రాయలచెరువు ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. అభిమానులు కేరింతలు కొడుతూ యువనేతను స్వాగతించారు. స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను యువనేత అడిగి తెలుసుకున్నారు. రాయలచెరువులో వైసీపీ నేతల అక్రమాలకు అంతులేకుండా పోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రాయలచెరువులోని మట్టిని అక్రమంగా వైసిపి నేతలు దోచుకుంటున్నారని స్థానికులు లోకేష్ దృష్టికి తెచ్చారు. ఉదయం కమ్మవారిపల్లిలో నిరుద్యోగ యువత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. 23రోజులపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో హోరెత్తించిన యువగళం పాదయాత్ర గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 23రోజుల పాటు 300కిలోమీటర్లకు పైగా పాదయాత్ర కొనసాగింది.



**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన సమస్యలు:**

**పదెకరాల రైతును...అప్పులతోనే జీవితాన్ని లాగుతున్నా**

**-సి.జనార్ధన్ రెడ్డి, రావులొడుగు, పెద్దబడుగూరు మండలం.**

నేను పదిఎకరాల రైతును. ముగ్గురు బిడ్డలు



ఉన్నారు. వ్యవసాయంలో ప్రతిఏటా నష్టాలే వస్తున్నాయి. అప్పులతోనే బతుకుబండి లాగాల్సి వస్తోంది. ఇప్పటివరకు రూ.8లక్షల అప్పు చేశాను. గతంలో డ్రిప్ పరికరాలు సబ్సిడీపై ఇచ్చేవారు. ఇప్పుడు రూపాయి సబ్సిడీ రావడం లేదు. నిన్ననే లక్షరూపాయలతో డ్రిప్ పైపులు కొన్నా. గతంలో చంద్రబాబు గారి హయాంలో రూ.50వేలు రుణమాఫీ అయింది.



**కూలీపనులు చేసుకొని కుటుంబాన్ని నడుపుతున్నా**

**-రామకృష్ణ గౌడ్ - కోనఉప్పలపాడు, తాడికిమండలం.**

నాకు ఉన్న ఎకరన్నర పొలంలో నిమ్మచెట్లు పెట్టాను. గత ఏడాది మరో ఎకరన్నర తీసుకొని ఉల్లిపంట వేశాను. రూ.60వేలు నష్టం వచ్చింది. భార్య ఇంటర్ చదివిన కొడుకు, నేను కూలీపనుల కెళ్లి జీవనం సాగిస్తున్నాం. ఆర్ డిటీ స్వచ్ఛంద సంస్థవారు 3గేదెలు ఇస్తే వాటి ద్వారా కొంత ఆదాయం వస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం చాలా కష్టం.

**చంద్రబాబు వస్తేనే స్థానికంగా ఉద్యోగాలు**

**-కిషోర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, కమ్మవారిపల్లి.**

2020లో బి.టెక్ చదివాను. గతఏడాది ఎంబిఎ పూర్తిచేసి బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాను. అనంతపురంలో ఎంబిఎ చదివితే పీజీకి ఫీజు రీఎంబర్స్ మెంట్ రాలేదు. మా గ్రామానికి చెందిన నాలాంటి వారు 35మంది హైదరాబాద్, బెంగుళూరు వెళ్లి ఉద్యోగం చేసుకుంటున్నాం. మళ్లీ రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి స్థానికంగా ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబుగారే సిఎం కావాలి.













చైతన్యరథం

# అరటి రైతులకు సబ్సిడీలు

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే అరటి రైతులకు గతంలో ఇచ్చిన సబ్సిడీలను అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి నియోజకవర్గం టి కొత్తపల్లి గ్రామంలో అరటి రైతులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి రాగానే రైతులకు బోరాన్, జింక్, జిప్సం వంటి రసాయనాలు సబ్సిడీపై అందిస్తామని లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొని వున్నదని చెప్పారు. టిడిపి హయాంలో ప్రత్యేక రైతు బడ్జెట్ ప్రవేశపెట్టి వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు. అరటి సాగు చేసుకున్న రైతులకు 5ఎకరాల వరకు సబ్సిడీ అందించి నట్లు చెప్పారు. నష్టపోయిన అరటి రైతులకు టిడిపి ప్రభుత్వం హెక్టారుకు రూ. 12 వేల సాయం అందిస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని రూ.10 వేలకు కుదించిందన్నారు. చంద్రబాబు అసెంబ్లీలో నిలదీసే వరకు పంటల బీమా ప్రీమియం ను జగన్మోహన రెడ్డి చెల్లించలేదని ఆరోపించారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి నియోజకవర్గం లోని యాడికి గ్రామస్తులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని నాశనం చేసాడని లోకేష్ ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను దూరం చేసేందుకు ఫీజు రీ యింబర్సిమెంట్ ను రద్దు చేశాడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు విద్య అందేలా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫీజు రీ యింబర్స్మెంట్ విధానాన్ని పునరుద్ధరించడం తో పాటు కాలేజీలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.







# డప్పు కళాకారుల పెన్షన్ పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే డప్పు కళాకారుల పెన్షన్లు పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి నియోజకవర్గంలో తనను కలిసిన డప్పు కళాకారులతో లోకేష్ సంభాషించారు. వారి సమస్యలను విన్న లోకేష్ వాటిపై సానుకూలంగా స్పందించారు. 50 ఏళ్లు నిండిన దళిత డప్పు కళాకారులకు టిడిపి ప్రభుత్వం లో పెన్షన్ ఇవ్వామని లోకేష్ చెప్పారు. జగన్ సిఎం అయిన తర్వాత దళితులపై కక్ష సాధిస్తున్నాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం దళితులకు అండగా నిలబడతామని చెప్పారు.

# రైతు పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే గతంలో అమలుచేసిన రైతు సంక్షేమ పథకాలు అన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి నియోజకవర్గం పి కొట్టాలపల్లి గ్రామంలో రైతులు లోకేష్ ను కలిసి తమ సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి రాగానే రైతులను అన్నివిధాల ఆదుకుంటామని లోకేష్ చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పరిపాలన చేశారని చెప్పారు. రైతులకు నష్టం కలగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక పరిపాలన చేస్తోందని విమర్శించారు.

# అన్నిరంగాల్లో యువతకు ఉద్యోగావకాశాలు

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ, ప్రయివేటు, స్వయం ఉపాధి రంగంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం కమ్మవారిపల్లి లో నిరుద్యోగులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి హయాంలో యువతకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని లోకేష్ తెలిపారు. పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయిన యువతను రాష్ట్రానికి వచ్చే విధంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి పాలనలో యువతకు అన్నీ రంగాల్లో పెద్దపీట వేసామన్నారు. టిడిపి హయాంలో 6లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. ప్రతిపటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఓట్లు వేయించుకొని యువతను జగన్ మోసం చేశాడని విమర్శించారు.

# పంచాయతీలను బలోపేతం చేస్తాం

- నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే పంచాయతీలను బలో పేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తాడిపత్రి నియోజక వర్గంలోని రాయలచెరువు గ్రామస్థులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాలు కళావిహీనంగా మారాయన్నారు. గ్రామపంచాయతీ లలో అభివృద్ధి పనులకు ఉద్దేశించిన ఫైనాన్స్ కమీషన్ నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించిందని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రామాలలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయటంతో పాటు రాయల చెరువు గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# రోజులు లెక్కపెట్టుకోండి..



(మొదటిపేజి తరువాయి)

సభ్యత ఉంది కాబట్టే హద్దులుమీరి వ్యక్తిగతంగా పోవడంలేదు అని చెప్పారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైసీపీనేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరిన సందర్భంలో పార్టీ అధినేత చంద్రబాబు ప్రసంగిస్తూ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రజల నమ్మకం.భవిష్యత్తా? కానేకాదు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం. జగన్ ఉంటే రాష్ట్రం అంధకారమే. సైకో పోకపోతే ప్రజలే రాష్ట్రం వదిలిపోవాలి. టీడీపీ కార్యాలయంపై దాడిచేసి. విజయవాడలో గూండాయిజం, రౌడీయిజం చేస్తున్నవారి తోకలు కత్తిరిస్తా అని హెచ్చరించారు. కేసులకు భయపడితే జగన్ పై పోరాడలేం. కేసులతో ఏం పీకుతాడు? 10రూపాయలు ఇస్తూ, 100రూపాయలు లాక్కుంటున్న జగన్, వైసీపీనేతల దుర్మార్గాలు, దోపిడీ, కబ్జాలు చూశాక కూడా వైసీపీజెండా పట్టుకుంటారా? పింఛన్ అడిగిన ముస్లిం మహిళను బెదిరించి, భయపెట్టి పొట్టనపెట్టుకున్న పార్టీ వైసీపీ. మీ బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే, మీ జీవితాలు సంతోషంగా ఉండాలంటే తక్షణమే వైసీపీ జెండాను కృష్ణానదిలో పడేసి, తెలుగుదేశం జెండా పట్టుకోండి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. యువతీయువకులు వారి భవిష్యత్ కోసం తెలుగుదేశం జెండా పట్టారు. నేను అధికా రంలోకి రావాలని మీతో మాట్లాడటంలేదు. సైకోపాలనకు ఇంకఒక్కసంవత్సరమే. సైకో పోకపోతే ప్రజలే రాష్ట్రం వదిలిపోవాలన్నారు. ఈ మధ్య ఇంటింటికీ జగన్ స్టిక్కర్లు అతికిస్తున్నారు. మనఇళ్లమీద సైకో బొమ్మలేంటి? వేరే వారి ఇళ్లగోడలపై రాయాలన్నా, ఎలాంటి కరపత్రాలు, బొమ్మలు అతికించాలన్నా ఇంటి యజమానుల అనుమతి తప్పనిసరి. ఎవరి అనుమతి తీసుకొని వాలంటీర్లు జగన్ స్టిక్కర్లు ప్రజల ఇళ్ల గోడలపై అతికిస్తున్నారు. ప్రజలసొమ్ము జీతంగా తీసు కుంటున్న వాలంటీర్లు సైకో ముఖ్యమంత్రి కోసం ఎలా పనిచేస్తారు? అని ప్రశ్నించారు. జగన్ అనేవాడు సమాజానికి పట్టిన క్యాన్సర్. జగన్ బిడ్డకాదు, క్యాన్సర్ గడ్డ. శరీరం లో ఏ భాగానికి అయినా క్యాన్సర్ వస్తే వెంటనే ఆపరేషన్ చేయించుకుంటాం. లేకపోతే బతకరు. క్యాన్సర్ ఏ అవయవానికి వస్తే అది దెబ్బతిని, మనిషే చనిపోయే పరిస్థితి వస్తుంది. ఆక్యాన్సర్ మాదిరే జగన్ కూడా సమాజాన్ని, మరీ ముఖ్యంగా ఆడబిడ్డ ల్ని పట్టిపీడిస్తున్నాడు అని ధ్వజమెత్తారు. నిత్యావసరధరలు పెరిగాయో లేదో, గ్యాస్ సిలిండర్ ధర పెరిగిందో లేదో ఆడబిడ్డలు చెప్పాలి. నూనె ధర ఎంతపెరిగిందో చూశాం. సలసలకాగే నూనెలో జగన్ ను వేస్తే, అప్పుడే అతనికిబుద్ధి వస్తుంది. మద్యం ధరలు, పెట్రోల్ డీజల్ ధరలు ఎంతపెరిగాయో చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు ఈనెల నుంచి రూ.5,500కోట్లు పెంచుతున్నాడు. యూనిట్ కు 50పైసలు పెంచుతున్నాడు. ఇదేకదా బాదుడే బాదుడు అంటే. జగన్ ఇచ్చేది పదిరూపాయలు. గుంజేది వందరూపాయలు అని విమర్శించారు. ఒకప్పుడు తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉంటే మనల్నిచూసి భయపడిన వారు, ఇప్పుడు మనల్నిహేళన చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. చాలామందికి జగన్ పనితీరు ఇంకాబాగా అర్థమైనట్టు లేదు. అర్థమైతే వెంటనే వైసీపీ జెండాను వదిలేయాలి. ఆ పార్టీజెండాను కృష్ణానదిలో వదిలేసి, వెంటనే టీడీపీ జెండా పట్టుకోవాలి. మిమ్మల్ని నాశనం చేసే జెండాను, సమాజాన్ని నాశనంచేసే జెం డాను మీరు మోస్తారా? సమాజానికి వైసీపీనేతలు ద్రోహం చేస్తుంటే, ఇంకా ఆపార్టీ జెండా ఎలా మోస్తారు? అని చంద్రబాబు ప్రశ్నించారు. బాబాయ్ ని జగన్ నిత్యం చంపేస్తున్నాడు. మొదటిరోజు గుండెపోటు, తర్వాతి రోజు రక్తపోటు. ఆ తరువాత గొడ్డలితో చంపి నా పేరు చెప్పిన వాళ్లు కరుడుగట్టిన నేరస్తులు, ఆర్థిక ఉగ్రవాదులు. జగన్ సమాజానికే ప్రమాదకరం. రాజకీయాలకు అనర్హుడు అని విమర్శించారు. జగన్ పెద్దసైకో అయితే, విజయవాడ తూర్పు నియోజకవర్గంలో చిన్నసైకో తయార య్యాడు. బెదిరిస్తున్నాడు జనాల్ని... అలాంటి వాళ్ల తోకలు కత్తిరిస్తాను. రౌడీయిజం చేసేవారి గుండెల్లో తెలుగుదేశం నిద్రపోతుంది అని హెచ్చరించారు. ఈ నియోజకవర్గంలోనే ఒక ముస్లింమహిళ వైసీపీకి పనిచేసింది. పింఛన్ ఇమ్మని అడిగిన పాపానికి ఆమెపైకి వేరేప్రాంతాలనుంచి తీసుకొచ్చిన రౌడీలను పంపారు. ఆడ వాళ్లతో ఆమెను కొట్టించారు. ఆమెను కొట్టి, తిరిగి ఆమెపై, ఆమె కుటుంబసభ్యులపై తప్పుడుకేసులు పెట్టారు . ఎందుకంటే పోలీసులు గ్రేట్ కదా! ఆమెపై కేసులు పెట్టి వేధించినందుకు గుండెపోటుతో చనిపోయింది. ఆమె కుటుంబసభ్యులకు ఏం సమా ధానం చెబుతాడని జగన్ ని ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు తప్పుడుకేసులు పెట్టే పోలీసులు టీడీపీ ప్రభుత్వంలో జాగ్రత్తగా ప్రజలు మెచ్చేలా పనిచేశారు. ఇప్పుడేమో ఇలా తయారయ్యారు. రౌతుకొద్దీ గుర్రం. మరలా రేపు టీడీపీప్రభుత్వం వస్తే బాగానే పనిచేస్తారు అని చెప్పారు. ముస్లిం మహిళను బెదిరించి, భయపెట్టి గుండెపోటుతో చనిపోయే పరిస్థితి తీసు కొచ్చారు. ఇలాంటి దారుణాలపై ఎవరూ మాట్లాడకూడదు? దుర్గ అనే మహిళ జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తే ఆమెచేసుకునే చిన్న ఉద్యోగం తీసేశారు. ఎవరూ అన్యాయంపై మాట్లాడకూడదు. ఒకప్పుడు ముఖ్యమంత్రి, మంత్రుల్ని నిలదీసిన ఈ ప్రజా నీకం ధైర్యం ఏమైపోయింది. ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణసమయంలో టీడీపీప్రభుత్వం ఒక్కఇల్లుకూడా తొలగించలేదు. కానీ వైసీపీప్రభుత్వం వచ్చాక 500ఇళ్లు తొలగించింది. ఆపార్టీనేతలే పేదల ఇళ్లు తీసేసిన స్థలాల్లో టెంట్లు వేసుకొని కూర్చున్నారు. ముందురోజుల్లో మీ ఇళ్లు, దుకాణాలు అన్నీ మావే అని వైసీపీవాళ్లు అంటారు. జగన్ మెడపై కత్తిపెట్టి ప్రజల ఆస్తులు లాక్కుంటున్నాడు అని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఎవరికీ భద్రతలేదు. రాజధాని పోయింది. పోలవరం పోయింది. పరి శ్రమలు రావడంలేదు. యువత భవిష్యత్ పోయింది. ఇన్నిజరిగినాకూడా మీకు పౌరుషం రావడంలేదు. 5రూపాయలు ఇస్తూ, 100రూపాయలు కొట్టేస్తున్న దొంగను పట్టుకొని తాటతీయాల్సిన బాధ్యతమీదే అని చంద్రబాబు పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం ఆరంభం మాత్రమే. కుప్పాన్ని గెలుస్తాను అంటున్న జగన్ ముందు పులివెందులను కాపాడుకోవాలి. ఒళ్లంతా పొగరెక్కితే వారి పొగరు తగ్గించాలి. ప్రజలప్రాణాలు, ఆస్తులు, భూములకు రక్షణగా ఉండా ల్సిన విషయం మర్చిపోయి, జగన్ అతని సైకో బ్యాచ్, ప్రాణాలు తీస్తూ ఆస్తుల్ని కబ్జా చేస్తున్నారు. విజయవాడలో ఫ్యాక్షన్ రాజకీయాలు సాగనివ్వమని వెల్లడించారు. రమేశ్ యాదవ్ టీడీపీలో చేరడం ద్వారా ఒకస్ఫూర్తి ఇచ్చాడు. వైసీపీవల్ల రాష్ట్రానికి నష్టమని, సమాజానికిచేటని ముందే పసిగట్టి, తెలుగుదేశం జెండా కప్పుకున్నాడు. ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే, వైసీపీఎమ్మెల్యేలను ప్రలోభపెట్టామని నోటి కొచ్చినట్టు మాట్లాడారు. టీడీపీ అభ్యర్థి అనురాధ 23వతేదీన, 23 ఓట్లతో, 2023లో గెలవడం దేవుడి స్క్రిప్టే. అరాచకానికి, ప్రజా వ్యతిరేకవిధానాలకు కూడా ఒక హద్దుఉంటుంది. ఆ హద్దుని వైసీపీనేతలు ప్రభుత్వం దాటేసింది అని చెప్పారు. యువత, ఆడబిడ్డలు, రైతులు అందరూ మూకుమ్మడిగా వైసీపీప్రభుత్వంపై తిరుగు బాటు చేయాలి. రాష్ట్ర భవిష్యత్ కోసం అందరూ పట్టుదలతో, స్ఫూర్తితో పనిచేయాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్

(మొదటిపేజి తరువాయి)

నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ వ్యవస్థను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలకు కూడా గౌరవం లేదు, చేసిన పనులకు బిల్లులు లేవు. వైసీపీ పాలన అంతమవ్వాలని వైసీపీ సర్పంచులే అంటున్నారు. ప్రకాశం జిల్లాలో ఓ సర్పంచి జగన్ ని గెలిపించి పెద్ద తప్పు చేశామని బహిరంగంగా మీడియా ముందు చెప్పుతో కొట్టుకున్నాడు. సర్పంచ్ లు తమ హక్కుల కోసం పోరాడాలి, లేదంటే ఆ పదవికి అన్యాయం చేసినవారవుతారు. జగన్ ఒక సైకో ఆ సైకోకు భయపడిపోతే రాష్ట్రం నాశనమవుతుంది, ఎదురు తిరిగి పోరాటం చేస్తే ప్రజలు మీకు అండగా ఉంటారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కోసం సర్పంచ్ లు పోరాటం చేయాలి,అక్రమ కేసులకు భయపడొద్దు, టీడీపీ మీకు అన్ని విధాల అండగా ఉంటుంది. టీడీపీ అధికారంలోకి వస్తే సర్పంచ్ లకు పూర్వ వైభవం తీసుకొస్తాం, నిధులు, విధులు ఇచ్చి మీ హక్కులు కాపాడుతాం. గ్రామంలో ఉన్న సహజవనరుల్ని కాపాడుకోవటం సర్పంచ్ ల బాధ్యత వైసీపీ నేతలు అక్రమంగా మైనింగ్ , ఇసుక తవ్వకాలు జరిపితే ఎక్కడికక్కడ అడ్డుకోవాలి. ఇష్టానుసారం ఇసుక తవ్వితే భూగర్భ జలాలు ఎండిపోయి పర్యావరణం ప్రమాదంలో పడుతుంది తద్వారా భవిష్యత్ తరాలు నష్టపోతాయి. టీడీపీ హయాంలో పంచాయితీరాజ్ కి నరేగా నిధులు అనుసంధానం చేసి గ్రామాల్లో పంట కుంటలు తవ్వి భూగర్భజలాలు పెంచాం. వైసీపీ పంచాయితీ వ్యవస్థను ఎలా దుర్వినియోగం చేసిందో ప్రజలను చైతన్యం చేయాలి. సర్పంచ్ లకు అన్ని విధాల అండగా ఉంటాం, టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని పనులు చేయిస్తాం, పెండింగ్ బిల్లులు, నిధులు విడుదల చేస్తాం. వైసీపీ సర్పంచుల్ని కలుపుకుని ఛలో అమరావతి, ఛలో ఢిల్లీ, కలెక్టరేట్ల ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించండి. జగన్ రెడ్డి పంచాయితీ వ్యవస్థను దుర్వినియోగం తీరు ప్రజలకు వివరించండి.

టీడీపీ వాలంటీర్లకు వ్యతిరేకం కాదు, వాలంటీర్లు ప్రజా సేవ చేస్తే స్వాగతిస్తాం, కానీ ప్రజాధనం జీతంగా తీసుకుంటూ వైసీపీకి సేవ చేయటం ఏంటి? అనుమతి లేకుండా ప్రజల ఇళ్లకు , ప్రవేట్ ఆస్తులు స్టిక్కర్లు అంటించటం నేరం. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వాలంటీర్లు ఆ పని చేయటం ఇంకా పెద్ద నేరం. వాలంటీర్లు వైసీపీ స్టిక్కర్లు అంటిస్తే వీడియోలు తీసి ఎంపీడీవో, కలెక్టర్లకు ఫిర్యాదు చేయండి.

జగన్ వల్ల లాభపడినవారు వందల సంఖ్యలో ఉంటే నష్టపోయిన వారు కోట్ల సంఖ్యలో ఉన్నారు.



నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలు, అన్ని కులాల ప్రజలు నష్టపోయారు. జగన్ ఒక పెద్ద సైకో, ఆ సైకో మరికొంతమంది సైకోలను తయారు చేశారు. చైతన్య రథం పత్రికకు సీఐడీ నోటిలిచ్చారు, అసలు సీఐడీకీ ఏం సంబంధం? పాదయాత్రలో మాట్లాడొద్దంటూ లోకేశ్‌కి తాడిపత్రి డీఎస్పీ నోటిసులిస్తారా? ఎంత దుర్మార్గం. అడిగే వాళ్లు లేరని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రం అంధకారం కాకుండా ఉండేందుకు, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు నేను పోరాటం చేస్తున్నా. వైసీపీ గ్రాఫ్ పడిపోయి టీడీపీ గ్రాఫ్ పెరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది పులివెందుల్లో సైతం రామ్ గోపాల్ భారీ మెజార్టీతో గెలిచారు. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేల్లోనే జగన్ పట్ల తిరుగుబాటు ప్రారంభమైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజయమని చంద్రబాబు నాయుడు అన్నారు.

# రెడ్డి సోదరులూ... ఆలోచించండి









(మొదటిపేజి తరువాయి)

నియోజకవర్గం తూట్రాలపల్లి గ్రామంలో రెడ్డి సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గీయులు లేవనెత్తిన పలు సందేహాలను లోకేష్ నివృత్తి చేశారు. తాడిపత్రిలో ఉన్న రెడ్లపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మీ పరిపాలన వస్తే మాపై అక్రమంగా పెట్టిన కేసులను తొలగిస్తారా? వైసీపీ అధికారంలోకి వచ్చాక రెడ్లు ఆర్థికంగా చితికిపోయారు. మీరు మాకు ఎటువంటి భరోసా కల్పిస్తారు? వ్యవసాయం చేస్తున్న రెడ్డి రైతులు జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయారు. మీరు అధికారంలోకి వస్తే మమ్మల్ని ఎలా ఆదుకుంటారు?నిరుపేద రెడ్లకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను ఆధారంగా చేసుకుని 10శాతం రిజర్వేషన్ అమలు కల్పించాలి. మీరు అధికారంలోకి వస్తే అమలు చేస్తారా? కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. దాన్ని అడ్డుకోకపోతే మా ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిపోతుంది. మీరు అధికారంలోకి వస్తే దాన్ని ఆపుతారా? హంద్రీనీవా పనులను జగన్ నిలిపేశాడు. మీరు దాన్ని పూర్తిచేస్తారా? అని పలువురు ప్రతినిధులు లోకేష్ ను ప్రశ్నించారు.

రెడ్డి సామాజిక ప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ జగన్ చేతిలో తాడిపత్రిలోని రెడ్లు మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్లు మొత్తం బాధితులే. సీనియర్ నాయకులు జేసీ జనార్థన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సోమిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి లపై జగన్ సర్కార్ అక్రమ కేసులు పెట్టి వేధించింది. వైసీపీ పాలనలో పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడవు. ఎందుకంటే అవన్నీ అక్రమ కేసులే. టిడిపి అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులన్నీ మాఫీ చేస్తాం. తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై జ్యుడీషియల్ విచారణ జరిపిస్తాం. చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారికి శిక్ష పడేలా చేస్తాం అని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పేద రెడ్లను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. డ్రిప్ విధానం రాయలసీమకు ఎంత ముఖ్యమో నేను కళ్లారా చూశాను. రాయలసీమ ముద్దుబిడ్డ అని చెప్పుకునే జగన్ కు రాయలసీమకు డ్రిప్ ఎంత ముఖ్యమో తెలియదా? డ్రిప్ ఎందుకు రద్దు చేశాడు? మేం అధికారంలో ఉండగా డ్రిప్ ను సబ్సిడీపై ఇచ్చాం. నేడు ఆ ఫలితాలు చూస్తున్నాం. జగన్ రెడ్డి సీఎం అయ్యాక డ్రిప్ రద్దు చేయడం వల్ల రైతులు నష్టాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశంలోనే ఏపీని రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానానికి తెచ్చాడు. మేం అధికారంలోకి వచ్చాక డ్రిప్, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, యంత్రాలు, యంత్ర పరికరాలు, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై గతంలో ఏ విధంగా అందించామో మళ్లీ ఆ విధానాలను పునరుద్ధరిస్తామని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ తో అనుసంధానం చేసి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెట్టి చీనీ తదితర పంటలకు లాభాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. రెడ్ల కార్పొరేషన్ ను మేం అధికారంలోకి వచ్చాక బలోపేతం చేస్తాం. పేద రెడ్లకు అభివృద్ధిలోకి తీసుకొస్తాం. అప్పర్ భద్ర ప్రాజెక్టును నేను నా పాదయాత్ర ప్రారంభం నుండి వ్యతిరేకిస్తూనే వచ్చా. హంద్రీనీవా ప్రాజెక్టును మేం 90శాతం పూర్తిచేశాం. మిగిలిన దాన్ని జగన్ రెడ్డి గాలికొదిలేశాడు. రాయలసీమపై ప్రేమ ఉంటే పూర్తి చేసేవాడు అని విమర్శించారు. అప్పర్ భద్రపై టీడీపీ నుండి కేంద్రానికి లేఖ రాసి, మన అభ్యంతరం చెప్పి ఆపేందుకు ప్రయత్నిస్తాం. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుంసధానం చేసి శాశ్వతంగా రాయలసీమ నీటి కష్టాలను పరిష్కరిస్తామని తెలిపారు. పోలవరాన్ని, ఇతర నీటి ప్రాజెక్టులను పూర్తిచేసేది...రిబ్బన్ కట్ చేసేది చంద్రబాబే. మీకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే అమలు చేస్తామని చెప్పారు.

**ఈ డబ్ల్యు ఎస్ అమలు చేస్తాం**

రాజకీయాల్లో రాజనీతి ఉండాలి. లక్ష్మణరేఖ దాటకూడదు. రెడ్డి సోదరులకు గౌరవం దక్కింది టీడీపీ పాలనలోనే జగన్ పాలనలో రెడ్డి సోదరులు కూడా బాధితులే కాంట్రాక్టులు చేసిన రెడ్లు ఆత్మహత్యలు చేసుకనే దుస్థితి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద రెడ్లను ఆదుకుంటాం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కూడా అమలు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఎన్టీఆర్ పై పోటీ చేశారు. మేం జేసీని రాజకీయ ప్రత్యర్థిగానే చూశాం తప్ప, ఏనాడూ వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడలేదు. రాజశేఖర రెడ్డి, చంద్రబాబు కూడా ఏనాడూ వ్యక్తిగత దూషణలకు పోలేదు అని చెప్పారు. రాష్ట్రమంతా తాడిపత్రిలో ఏం జరుగుతుందో చూస్తోంది. ప్రత్యర్థి ఇంటికెళ్లి కూర్చుని రెచ్చగొట్టే ఫ్యాక్షన్ రాజకీయం నేడు తాడిపత్రిలో జరుగుతోంది. జగన్మోహన్ రెడ్డి సాక్షిగా నా తల్లిని అసెంబ్లీలో అవమానించారు. గత చరిత్రలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేదు అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాలు జగన్ పాలనలో అవమానాలు, దాడులు, హత్యలు, అక్రమ కేసులకు గురవుతున్నారు. రెడ్డి సామాజికవర్గం కూడా జగన్ పాలనలో బాధితులుగా మారారు. టీడీపీ పాలనలో ఏనాడూ రెడ్డి సోదరులపై అక్రమ కేసులు పెట్టలేదు. వ్యాపారాలు చేసుకునే వారిని వేధించలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రిన్సిపల్ సెక్రటరీగా జవహర్ రెడ్డి పనిచేశారు. ఇద్దరం కలిసి పంచాయతీరాజ్ శాఖలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు రెడ్లు ఎంతో కష్టపడ్డారు. ఆస్తులు కూడా కోల్పోయారు. కానీ జగన్ పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే. కేవలం నలుగురు రెడ్లు మాత్రమే జగన్ పాలనలో బాగుపడ్డారు. మిగిలిన వారికి కనీసం జగన్ అపాయింట్ మెంట్ కూడా దక్కలేదు అని వివరించారు. టీడీపీ హయాంలో అన్ని కులాల వారిని సమానంగా చూశాం. తెలుగుదేశంపార్టీ వివిధ సామాజికవర్గాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం.

జగన్మోహన్ రెడ్డి కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అని విమర్శించారు. మేం అధికారంలోకి వచ్చాక రెడ్డి కార్పొరేషన్ కు దామాషా ప్రకారం నిధులు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడించారు. జగన్ రాష్ట్ర పరువును దిగజార్చాడు. రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడు. యువత భవిష్యత్తు సర్వనాశనం చేశాడు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి, కంపెనీ, పరిశ్రమ ఏదీ రాలేదు. రాష్ట్ర ప్రజలు బతుకుదెరువుకోసం పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు. రాష్ట్రాన్ని కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకునేందుకు రెడ్డి సోదరులంతా కలిసికట్టుగా ముందుకు రావాలని కోరుతున్నా అని లోకేష్ పిలుపునిచ్చారు.

# రోడ్‌షోలో జనజాతర







ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహించిన రోడ్ షో కు జనం పోటెత్తారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు వున్న రహదారి అంతా పసుపుమయం అయింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో చంద్రబాబు నిర్వహించిన రోడ్ షో కు టిడిపి శ్రేణులు కదం తొక్కాయి. అడుగడుగునా చంద్రబాబుకు జనం నీరాజనాలు పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు. దాదాపు ప్రతి చోటా భారీ గజమాలలతో స్వాగతం పలికారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో భారీగా జనసందోహం తరలి వచ్చింది. పెడన నియోజకవర్గం పరిధిలోని గూడూరు జంక్షన్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చంద్రబాబు కోసం గజమాలలతో పెద్ద సంఖ్యలో జనం ఆ ప్రాంతంలో వేచి చూస్తున్నారు. అదే సమయంలో వైసీపీ శ్రేణులు సైతం మంత్రి కోసం గజమాలను సిద్ధం చేసి వేచి చూస్తున్నారు. ఇరుపక్షాలు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. రోడ్ షో కు జనసందోహం పోటెత్తటంతో నిర్ణీత సమయం కంటే గంటలకొద్దీ జాప్యంతో కార్యక్రమం కొనసాగుతుంది. అయినప్పటికీ జనసందోహం అంతకంతకూ పెరుగుతూనే వుంది. అక్కడి నుంచి చంద్రబాబు రోడ్ షో మచిలీపట్నం నగరంలో ప్రవేశించగానే ఇసుకేస్తే రాలనంతగా జన సందోహం స్వాగతం పలికింది. నగర వీధుల్లో చంద్రబాబు నిర్వహించిన రోడ్ షో కు అద్భుత స్పందన లభించింది.

# సింగిల్ సింహం స్టిక్కర్లు అంటించుకుంటోంది



జనం నువ్వే మా దరిద్రం అంటున్నారు
జగన్
జగన్ పర్మినెంట్ గా లండన్ పారిపోవడం
ఖాయం
తాడేపల్లిలో పెద్దపిల్లి.. తాడిపత్రిలో
చిన్నపిల్లి!
రాయలచెరువు బహిరంగసభలో
యువనేత లోకేష్

ముఖ్యమంత్రి జగన్ మొన్నటి వరకూ సింహం సింగిల్ గా వస్తుంది అన్నాడు. ఇప్పుడు సంచి పట్టుకొని స్టిక్కర్లు అతికించుకుంటున్నాడు. వైసిపి నేతలు నువ్వే మా భవిష్యత్తు అంటూ స్టిక్కర్ అతికిస్తుంటే జనం మాత్రం మా దరిద్రం నువ్వే జగన్ అని అంటున్నారని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గం రాయలచెరువులో జరిగిన బహిరంగసభలో యువనేత మాట్లాడుతూ నువ్వే మా నమ్మకం అని స్టిక్కర్ అతికిస్తే సొంత తల్లి, చెల్లి నమ్మని వాడిని మేము ఎలా నమ్మాలి అని జనం నిలదీస్తున్నారుఅని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. జగన్ మోహన్ ఒక స్టిక్కర్ సీఎం, అందుకే ఆయనకి స్టిక్కర్ మోహన్ అని పేరు పెట్టాను. ఎవరికో పుట్టిన బిడ్డకు ఈయన తండ్రి అని చెప్పుకోవడం స్టిక్కర్ మోహన్ స్పెషాలిటీ. టిడిపి హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లకు వైసిపి రంగులు పూస్తాడు. పాదయాత్ర 68 రోజులకే వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇక 400 రోజులు పూర్తయ్యే సరికి జగన్ పర్మినెంట్ గా లండన్ కి పారిపోవడం ఖాయం. జగన్ ది మూర?త్వం. లోకేష్ ది మానవత్వం. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం. మీ లోకేష్ ది అంబేద్కర్ గారి రాజ్యాంగం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంబేద్కర్ రాజ్యాంగం దెబ్బకి తాడేపల్లి ప్యాలస్ లో భూకంపం వచ్చిందిఅని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ పర్యటించిన నేల తాడిపత్రి, చింతల రమణ స్వామి దేవాలయం, బుగ్గ రామలింగేశ్వర స్వామి కొలువైన ప్రాంతం తాడిపత్రి, మహాత్మా గాంధీ పర్యటించిన పవిత్ర నేల తాడిపత్రి. దక్షిణ భారతదేశంలోనే పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచిన తాడిపత్రి మున్సిపాలిటీ కలిగిన నియోజకవర్గం. నందమూరి తారకరామారావుని బర్తరఫ్ చేసినప్పుడు పిడికిలి బిగించింది తాడిపత్రి. ఇంత గొప్ప నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం అని లోకేష్ పేర్కొన్నారు.

**విషయం వీక్... పబ్లిసిటీ పీక్**

స్టిక్కర్ మోహన్ కి విషయం వీక్ . పబ్లిసిటీ మాత్రం పీక్స్ యువగళంలో వచ్చిన జనంతో తాడిపత్రి పోటెత్తిందని లోకేష్ చెప్పారు. ఒక్క ఉదాహరణ చెబుతాను. రూ.వెయ్యి దాటిన ఏ జబ్బుకైనా ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది అని ఫుల్ పబ్లిసిటీ ఇచ్చాడు. ఎక్కడైనా అమలు అవుతుందా? ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం దూది, మందులు కూడా లేవు. ఇక ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించక ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చెయ్యడం లేదు. ఇంత ఘోరమైన పరిస్థితి ఉంటే డాక్టర్లను ఒత్తిడి చేసి దొంగ రిపోర్టులు తయారు చేస్తున్నారు. ఇప్పుడు మళ్ళీ కొత్తగా ఫ్యామిలీ డాక్టర్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. గ్రామాలను ఉద్ధరిస్తా అని బిల్డప్ ఇచ్చాడు. ఇప్పుడు పంచాయతీ నిధులు మొత్తం కాజేసాడు. ప్రకాశం జిల్లా చినాంపల్లె వైసిపి సర్పంచ్ చెప్పుతో కొట్టుకొని నిరసన తెలిపాడు అని విమర్శించారు.

**స్టిక్కర్ సిఎం వద్ద రెండుబటన్లు**

స్టిక్కర్ మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. స్టిక్కర్ మోహన్ వాలంటీర్ వాసు ని అసత్య ప్రచారం ప్రచారం మొదలు పెట్టారు. వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి టిడిపి గెలిస్తే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తారు అని ప్రచారం చేస్తున్నారు. సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసిందే టిడిపి.సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన హిస్టరీ స్టిక్కర్ మోహన్ ది. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ స్టిక్కర్ మోహన్. స్టిక్కర్ మోహన్ యువతని చీట్ చేసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు అని విమర్శించారు.

**ప్రతిఏటా జాబ్ క్యాలెండర్**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ వెల్లడించారు. స్టిక్కర్ మోహన్ మహిళల తాళిబొట్లు తెంచుతున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని హామీ ఇచ్చారు.

**రైతులను కోలుకోలేని దెబ్బతీశాడు**

స్టిక్కర్ మోహన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడు. స్టిక్కర్ మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయువు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. నేరేడు,చీనీ, సపోట, దానిమ్మ, మామిడి, అరటి, వేరుశనగ, టమాటో రైతుల్ని మేము ఆదుకుంటాం అని లోకేష్ తెలిపారు. స్టిక్కర్ మోహన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు స్టిక్కర్ మోహన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు అని హెచ్చరించారు.

**బిసిలు, మైనారిటీల బ్యాక్ బోన్ విరిచాడు**

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు స్టిక్కర్ మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు, జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ ని చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు అని వివరించారు.

**మైనారిటీలకు దారుణమోసం**

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు అని తెలిపారు.

**తాడిపత్రిని అభివృద్ధి చేసింది జెసి కుటుంబం**

తాడిపత్రిని అభివృద్ధి చేసింది జేసి కుటుంబం. గతంలో పర్యటనకు వచ్చినప్పుడు మీ మున్సిపాలిటీ భవనం చూసి ఆశ్చర్యపోయాను. అభివృద్ధి లో జేసి ప్రభాకర్ రెడ్డి గారి రికార్డులు బ్రేక్ చెయ్యడం ఎవరి తరం కాదు. సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పార్కులు, ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి, ఎల్ఈడి విధి దీపాలు, స్కూల్స్, కాలేజీలు, రోడ్లు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసింది జేసి ప్రభాకర్ రెడ్డి గారు. అభివృద్ధి లో తాడిపత్రి మున్సిపాలిటీ దరిదాపుల్లో కూడా మరో మున్సిపాలిటీ లేదు. సిమెంట్ ఫ్యాక్టరీలు, సోలార్ ప్రాజెక్టులు, గ్రానైట్ పరిశ్రమలు

VIతో

# సింగిల్ సింహం స్టిక్కర్లు అంటించుకుంటోంది





(V తరువాయి)

తెచ్చి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించింది జేసి ప్రభాకర్ రెడ్డి అని లోకేష్ ప్రశంసించారు. వేసవిలోనూ తాడిపత్రికి తాగునీటి కష్టాలు లేవంటే దాని వెనుక జేసి ప్రభాకర్ రెడ్డి కష్టం కనిపిస్తుంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసింది. డ్రిప్ ఇరిగేషన్. సోలార్ పంపు సెట్లు ఇచ్చి రైతుల్ని ఆదుకుంది టీడీపీ ప్రభుత్వం. కానీ మీరు ఎం చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకోని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. జేసి పాలనలో తాడిపత్రి ఎలా ఉంది? దున్నపోతు పాలనలో తాడిపత్రి ఎలా ఉంది? అని ప్రశ్నించారు.

**తాడేపల్లిలో పెద్దపిల్లి.. తాడిపత్రిలో చిన్నపిల్లి**

తాడేపల్లి ప్యాలస్ లో పెద్ద పిల్లి ఉంది. తాడిపత్రిలో చిన్న పిల్లి ఉంది. పేరుకే పెద్దారెడ్డి చేసేవి అన్ని చిల్లర పనులే. తాడేపల్లి ప్యాలస్ పిల్లి పరదాలు కట్టుకొని ప్రజల్లోకి వెళ్తుంది. తాడిపత్రి పిల్లి ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఎవరూ లేరు అని కన్ఫర్మ్ చేసుకున్నాక వెళ్లి బిల్డప్ ఇస్తుంది. పిల్లి సరదాగా సింహాసనం మీద కూర్చున్నంత మాత్రానా సింహం అవుతుందా? తాడిపత్రి పిల్లి ని చూస్తే జాలి వేస్తుంది. నా పాదయాత్ర పూర్తయిన తరువాత ధర్మవరంలో అబ్బాయ్ కేటు పోసుకున్నాడు. బాబాయ్ నా పాదయాత్ర నియోజకవర్గంలో ప్రారంభం కాకముందే పోసేసుకున్నాడు అని ఎద్దేవ చేశారు.

**అవినీతి అనకొండ పెద్దారెడ్డి**

తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసే అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నియోజకవర్గంలోని కొండలు, గుట్టలు, నదులు, గనులు అన్నిటిని మింగేస్తున్న అతి పెద్ద అవినీతి అనకొండ ఈయన. ఎమ్మెల్యే కాకముందు చిన్న వాహనం ఉండేది. ఇప్పుడు పదుల కొద్దీ లగ్జరీ కార్లు ఎలా వచ్చాయి. ఈయన అవినీతిలో అంచెలంచలుగా ఎదిగాడు. మొదట్లో పెన్నా నది నుంచి ఇసుక తోలే ఎద్దుల బండి యజమానుల నుండి రూ.10 వేలు వసూలు చేసేవాడు. తర్వాత కొద్దికొద్దిగా నదిని ఆక్రమించేశాడు. ఎవరైనా ఇంటికి గేటు పెట్టుకుంటారు.. పొలాలకు కంచెలు వేసుకుంటారు. కానీ ఈ పెద్దారెడ్డి స్టైల్ వేరు. ఏకంగా పెన్నా నదికే గేట్లు పెట్టేసాడు. తన అనుచరులకు నదిని వాటాలు వేసి పంచేసాడు. రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నాడు. ఇదంతా తాడిపత్రి టౌన్ కు ఆనుకునే జరుగుతోంది. ఇసుకలో కమీషన్ రూపంలో రోజుకు మూడు లక్షలు ఆయన జేబులోకి వెళ్ళిపోతోంది. ఇలా రెండు సంవత్సరాలుగా పెన్నా నదిని కొల్లగొడుతు న్నాడు. పెద్దపప్పూరు మండల కేంద్రం సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని వేల టిప్పర్ల ఇసుక అక్రమంగా తరలించారు. మైన్స్ అధికారులు వచ్చి అడ్డుకున్నా ఇసుక తవ్వకాలు ఆపలేదు. పర్మిషన్ చూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని జేసి ప్రభాకర్ రెడ్డి సవాల్ చేసారు. ఆ తరువాత అనుమతులు ఇచ్చారు. అనుమతి ఇచ్చింది గోరంత. తవ్వుతుంది కొండంత. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇసుక దందా చూసిన తర్వాత..ఆయన అన్నం తిని బతుకుతున్నాడా ఇసుక తిని బతుకుతున్నాడా అనే అనుమానాలు కలుగుతున్నాయి అని ఆరోపించారు.

**కొండలు, గుట్టలనూ వదలడం లేదు**

ఇసుకతోపాటు ఈ పెద్దారెడ్డి కొండలు గుట్టలను కూడా వదలడం లేదు. ఎర్రగా ఉన్న గుట్ట కనిపిస్తే చాలు



తవ్వేస్తున్నారు. మట్టిని ట్రాక్టర్ రూ.2000 చొప్పున తాడిపత్రిలోనే విక్రయిస్తున్నారు. మట్టి తవ్వకాలతో గుట్టలను చదును చేసిన తర్వాత పనిలో పనిగా ఆ భూమిని ఆక్రమించేసి కంచె వేసుకుంటున్నాడు. అంటే ఒక దెబ్బకు రెండు పిట్టలు. ఎర్రగుట్టపల్లి వద్ద ఉన్న గుట్టను మీ పెద్దారెడ్డి బంధువు పూర్తిగా తవ్వేసి మట్టిని విక్రయించుకున్నాడు. తర్వాత ఆ గుట్టను ఆక్రమించి చదును చేశాడు. పెదపపూర్ మండలం ముచ్చుకోట గ్రామంలో ఓ విశ్రాంత అధికారి తనకున్న భూమిలో కొంత ఆలయానికి ఇచ్చాడు. మిగిలిన భూమిలో ఇల్లు కట్టుకొని జీవనం సాగించాలని ఆశించారు. అయితే ఈ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుచరులు ఆ భూమిని కబ్జా చేశారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే. దీంతో ఆ వృద్ధ దంపతులు వారి స్థలంలో నిరసనకు దిగాల్సిన దుస్థితి ఏర్పడింది. చాగల్లు రిజర్వాయర్లో ముంపునకు గురైన గ్రామస్తులకు డ్యాం పక్కనే పునరావాసం కల్పించారు. ఆ గ్రామంలో గుడి, బడి వంటి భవిష్యత్తు అవసరాల కోసం రెండు ఎకరాలు కేటాయించారు. ఎమ్మెల్యే అనుసరుడు ఆ భూమిని కబ్జా చేసి పంటలు వేశాడు. రాయల చెరువులోని బలపం ఫ్యాక్టరీల యజమానులను బెదిరించి కమిషన్లు వసూలు చేస్తున్నాడు. కప్పం కట్టని వారిపై అధికారులను ఉసిగొల్పి వేధింపులకు గురి చేస్తున్నాడు. ఇటీవల ఒక నెల రోజులపాటు రాయలచెరువులోని బలపం ఫ్యాక్టరీలన్నింటిని మూయించి నానా ఇబ్బందులు పెట్టాడు. దీంతో ఆ ఫ్యాక్టరీ యజమానులు అంతా కలిసి ఎమ్మెల్యేలకు కమిషన్ ఇచ్చుకోవాల్సి వచ్చిందని వివరించారు.

**సొంతపార్టీ కార్యకర్తలు కూడా బలి**

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధన దాహానికి సొంత కార్యకర్తలను కూడా బలి తీసుకున్నాడు. ఎమ్మెల్యే అనుచరుల అక్రమాల గురించి తెలుసుకున్న ఎల్లనూరు మండలానికి చెందిన వైసిపి సర్పంచ్ పై దొంగతనం కేసు బనాయించి పోలీసులతో అతి కిరాతకంగా కొట్టించారు. దెబ్బలకు తాళలేక ఆ వైకాపా సర్పంచ్ చనిపోవడంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి తీసుకెళ్లి శవాన్ని పడేశారు. అవమానభారంతో ట్రాన్స్ఫార్మర్ పట్టుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి కేసును పక్కదారి పట్టించారు. ఆ సర్పంచ్ తల్లి తన కొడుకు ఆత్మహత్య చేసుకోలేదని కొట్టి చంపారని చాలా స్పష్టమైన ఆరోపణలు చేస్తూ ఎస్పీ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు అని ఆరోపించారు.

**జగన్ హామీలు ఏమయ్యాయి?**

పాదయాత్రలో భాగంగా తాడిపత్రి వచ్చిన జగన్ నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తిచేస్తాం అని హామీ ఇచ్చాడు.పెండేకల్లు ప్రాజెక్టు నిర్మించి ఏళ్లు అవుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.122 కోట్లతో కాలువలు పూర్తి చేసి 18వేల ఎకరాలకు నీరు అందిస్తాం అన్నారు. కనీసం ఒక గంప మట్టి కూడా తియ్యలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం. తాడిపత్రిలోని గ్రానైట్ పరిశ్రమలను ఆదుకుంటామని జగన్ హామీ ఇచ్చారు. మూతబడిన పరిశ్రమలు తెరిపించి 20,000 మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. గ్రానైట్ పై రాయల్టీని తగ్గించి యజమానులను ఆదుకుంటామని చెప్పిన జగన్.. అవేవీ చేయకపోగా రివర్స్ కరెంటు చార్జీలు పెంచారు. రాయల్టీ రెండింతలు పెంచారు. కరెంటు కోతలు విధించారు. కరెంటు కోతలతో చాలా పరిశ్రమలు మూత పడ్డాయి. వందల మంది ఉపాధి కోల్పోయారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో రవాణా చార్జీలు భరించలేక వ్యాపారులు నష్టాలు మూటగట్టుకుని పరిశ్రమలను మోసేస్తున్నారు. జగన్ పాలనలో గ్రానైట్ పరిశ్రమ వెంటిలేటర్ మీద ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రానైట్ పరిశ్రమను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. పెంచిన రాయల్టీ, కరెంట్ ఛార్జీలు, పెట్రోల్,డీజిల్ ధరలు అన్ని తగ్గిస్తాం. వేధింపులు లేకుండా వ్యాపారం చేసుకునే పరిస్థితి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

**చేనేతలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

పాదయాత్రలో భాగంగా తాడిపత్రి వచ్చినప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రతి చేనేత కార్మికుడికి సంవత్సరానికి 24 వేలు అందిస్తానని హామీ ఇచ్చాడు. అయితే అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత నేతన్న నేస్తం అంటూ పథకాన్ని ప్రారంభించాడు. కార్మికులకు కాకుండా సొంత మగ్గం ఉన్నవాళ్లకి మాత్రమే పథకం అంటూ ఫిట్టింగ్ పెట్టారు. టిడిపి ప్రభుత్వంలో చేనేత కార్మికులకు ఆదరణ పథకం ద్వారా పరికరాలు అందించాం. టిడిపి ప్రభుత్వంలో చేనేత ఉత్పత్తులపై ఒక్క శాతం కూడా పన్ను విధించలేదు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి చేనేత ఉత్పత్తిపై 5 శాతం జీఎస్టీ విధించి చేనేతలను కోల్కోలేని దెబ్బ కొట్టాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత పై జీఎస్టీ ఎత్తివేస్తాం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలకు చేనేత రుణమాఫీ కింద 110 కోట్ల రూపాయలు చెల్లించాంఅని వివరించారు.

**వైసిపి హయాంలో చేనేతల ఆత్మహత్యలు**

వైసిపి ప్రభుత్వ హయాంలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి పరిహారం అందలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఎలా అయితే ఇచ్చామో అలానే యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీ అంది స్తాం. టిడ్కో ఇళ్ళు కేటాయిస్తాం. కామన్ వర్కింగ్ షెడ్లు నిర్మిస్తాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తాం. తాడిపత్రి చేనేతకు ఒక బ్రాండ్ క్రియేట్ చేస్తాం. చేనేత క్లస్టర్ కూడా ఏర్పాటు చేస్తాం. టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇల్లు 6300 మంజూరు కాగా 1800 ఇల్లు పూర్తీ చేయడం జరిగింది. వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. కార్యకర్తల్ని వేధించిన ఎవరిని వదిలి పెట్టను. జ్యూడిషియల్ ఎంక్వైరీ చేసి అతి చేసిన అధికారుల పై చర్యలు తీసుకుంటామని లోకేష్ వెల్లడించారు.

చైతన్యరథం







# 175 నియోజకవర్గాల్లోనూ టిడిపి గెలుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్ పైరీ డేట్ దగ్గరపడింది అని ఆయనన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం లో బుధవారం అర్ధరాత్రి జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ రాష్ట్ర భవిష్యత్ బాగు పడాలంటే వైసీపీ పార్టీని బంగాళాఖాతం లో కలిపేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు 5 కోట్లమంది ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాచైతన్యం తోనే తులసివనంలో గంజాయి మొక్కలను ఏరివేయాలని పిలుపునిచ్చారు.

వైసీపీ ప్రభుత్వం ప్రజలందరికీ బటన్ నొక్కుడు ద్వారా లక్షల కోట్లు పంచితే జగన్ ఒక్కడే 2 లక్షల కోట్లు బొక్కుతున్నారు అని చంద్రబాబు దుయ్యబట్టారు. నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, విద్యుత్, ఇంటిపన్ను, చెత్త పన్నుల ద్వారా ప్రజల నుంచి అదనంగా సేకరించిన రూ.4.5 లక్షల కోట్లు, అప్పు చేసిన రూ. 10 లక్షల కోట్లు ఎటు పోతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి మనిషీ పైనా రూ.2 లక్షలు, ఒక్కో కుటుంబంలో 5గురు సభ్యులు వుంటే రూ. 10 లక్షలు అప్పు భారం మోపారని విమర్శించారు. ఆ అప్పు ఎవరు చెల్లించాలని ప్రశ్నించారు. మద్యనిషేధం చేస్తానని చెప్పి మద్యం ఆదాయాన్ని 25 సంవత్సరాలు తాకట్టు పెట్టాడని విమర్శించారు.

జగన్ క్యాన్సర్ లాంటి వ్యక్తి అని చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ పోతేనే రాష్ట్రానికి భవిష్యత్ వుంటుందన్నారు. టిడిపి హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరిగాయన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో వాటా, మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, విద్య, ఉద్యోగాలలో 33 శాతం రిజర్వేషన్ లను ఎన్టీఆర్ కల్పిస్తే తాను మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రపంచంలోనే మొదటి సారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేదల కోసం తాను పెట్టిన చంద్రన్న భరోసా, విదేశీ విద్య పథకాలను వైసీపీ ప్రభుత్వం తీసివేసిందని ఆరోపించారు.

పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లను సైతం మూసివేసిన దుర్మార్గుడు జగన్ అని దుయ్యబట్టారు. ఇసుక బంగారంలా మారిందని, వైసీపీ నాయకులకు ఇసుక దోపిడీ నిత్యకృత్యం గా మారిందన్నారు. ఇసుక విధానం కారణంగా రాష్ట్రంలో నున్న 50 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడి అన్నమో రామచంద్రా అంటూ అలమటించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు కొనసాగుతున్నాయని చెప్పారు. లాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా ల నుంచి వచ్చే డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్ కే పోతున్నదని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయం లేకపోయినా వైసీపీ నాయకులు కొందరు గంజాయి పంట పండిస్తున్నారు అని ఆరోపించారు. దేశం లో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లో నే వుంటున్నాయన్నారు. రేషన్ బియ్యాన్ని సైతం రీ సైక్లింగ్ చేసి కాకినాడ పోర్ట్ ద్వారా ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రానికి రాజధాని సైతం లేకుండా చేసిన జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని చంద్రబాబు విమర్శించారు. పులివెందులలో బస్ స్టాండ్ కట్టలేని వ్యక్తి మూడు రాజధానులు నిర్మిస్తాననటం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్ ను సంపద సృష్టి కేంద్రంగా తీర్చిదిద్దిన విధంగా అమరావతిని తయారు చేయాలని అనుకున్నట్టు చెప్పారు. ప్రపంచంలోనే నీతివంతమైన ప్రభుత్వం గా గుర్తింపు పొందిన సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. పోలవరం సైతం టిడిపి హయాంలో 72 శాతం పూర్తయిందని చెప్పారు. 2019 లో టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చి వుంటే రాష్ట్రంలో కరువు శాశ్వతంగా కనుమరుగు అయ్యేదన్నారు.

అంతేగాక 2029 నాటికి రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలోనే ఆర్థికంగా మొదటి రెండు స్థానాల్లో వుండేవని చెప్పారు. తన శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోనూ, ప్రజాజీవితంలో నూ వుండే అర్హత జగన్ కు లేదని ఆయన చెప్పారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతిగా, నిజాయితీగా బతికానని, అందుకే ఎవరికీ భయపడనని చంద్రబాబు స్పష్టం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆక్వా రంగానికి పూర్వ వైభవం తీసుకు వస్తామని హామీ ఇచ్చారు.





















ఇదేం ఖర్మ


ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రస్తుత అరాచక ప్రభుత్వంపై పోరాటం చేయాలి. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. టీడీపి ప్రభుత్వము అధికారం చేపట్టిన వెంటనే అన్ని రంగాల్లో విప్లవత్మక మార్పులు చేపట్టడం జరుగుతుంది.

- కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి



# ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యింది : మాజీ మంత్రి కోండ్రు





రాజాం మండలం ఆగూరు గ్రామంలోశ్రీ పాదాలమ్మ గ్రామ దేవత ఉత్సవాల్లో పాల్గొని. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించి గ్రామస్థులతో కలిసి ఉత్సవాల్లో మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులతో కలిసి కోండ్రు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కేటాయించిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపిలో నిత్యావసరధరలు పెరుగుదల, ఇసుక మాఫియా,త్రాగునీటి సమస్య,రైతులు పండించే పంటల కు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, దేశం లోనే ఎక్కువగా అప్పులు బాధలతో ఆంధ్రప్రదేశ్ లో రైతులు ఆత్మహత్యలు పెరిగాయని కోండ్రు దుయ్యబట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తన అనాలో చిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌళిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి మళ్లీ వచ్చినప్పుడే రైతులకు మంచిరోజులు వస్తాయన్నారు.భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం అని కోండ్రు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు కనీసం ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని అసమర్థ సీఎం జగన్ మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు.ఈ వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులు,పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిరుద్యోగ సమస్య దేశంలోనే ఏపీ లో అత్యధికం గా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ లకు 25 శాతం సబ్సిడీ ఇచ్చి బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని కోండ్రు గుర్తుచేశారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కోండ్రు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ,జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కష్టపడే ప్రతి కార్యకర్తకు విలువ, గుర్తింపు ఇస్తాం : కే ఏ నాయుడు



పార్టీ బలోపేతానికి పని చేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇస్తామని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ.నాయుడు భరోసా ఇచ్చారు. బొండపల్లి మండలం నాయుడు ఫంక్షన్ హాల్లో గజపతినగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ.నాయుడు నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలకు సమాయత్తం కావాలని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలతో నేటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతీ ఒక్క బూత్ ఓటరు లిస్ట్ వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఎన్నికల సంబంధించి న కమిటీలు ఇప్పటికే బూత్ స్థాయి వరకు పూర్తి చేశామని, మిగిలినవి కూడా పూర్తి చేయాలని అన్నారు. అందరం పార్టీ బలోపేతానికి పనిచేద్దామని అన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గణబాబు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం 40వ వార్డు లో రచ్చబండ ,ఇదేం కర్మ రాష్ట్రానికి, కార్యక్రమంలో పశ్చిమ శాసనసభ్యులు గణబాబు పాల్గొని వైయస్సార్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పొలిమేర సీతారాం, 40వ వార్డు అధ్యక్షులు ఆర్.ఆర్ రాజు, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న , నానాజీ, రామారావు,సురేష్ , బొడ్డేటి నూకరాజు, పుక్కల కృష్ణ, తోట గణేష్ , కాకి పోలిరెడ్డి, జెర్రిపోతుల నర్సింగరావు, శ్రీకాంత్, మరియు కార్యకర్తలు వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం చూపుతానన్న బడేటి చంటి



టీడీపీ 3 వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఏలూరు టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రారంభించారు. అనంతరం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అను కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా చూస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ జలా బాలాజీ, చనపతి వెంకటరావు, సిరిశెట్టి నారాయణ, నూరుపల్లి హరి, సరికల్పి, పెద్దిరాజు, ఉంకుల రూపేష్, జాల శివశంకర్, గుంటూరు ప్రకాష్, విరబత్తుల రత్తయ్యా . పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న వంతల రాజేశ్వరి



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం, వెంకటాయపాలెం పంచాయితీ, నర్సింగ్ పేట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో రంపచోడవరం టీడీపీ ఇంఛార్జి,మాజీ ఎమ్మెల్యే శ్రీమతి వంతల రాజేశ్వరి పాల్గొని రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కరరావు,ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు,ఇంటి భాస్కరరావు, వెంకన్న, చిన్ని, వెంకటరత్నం, బట్టు భాస్కరరావు,రసూల్ రంపచోడవరం మహిళ నాయకురాలు కారం శేశాయమ్మ సోయం లక్ష్మి, నాగేశ్వరరావు, వేణు, సుదర్శన్ రావు,రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



29వ వార్డు టీడిపి అధ్యక్షులు ఉరుకుటి గణేష్ ఆధ్వర్యంలో, 29వ వార్డు,బీజేపీ విశాఖ దక్షిణ ఇంఛార్జి పల్ల చలపతి, బిజెపి సీనియర్ మహిళ లీడర్ పల్లా లక్ష్మి, ఓమ్మి వెంకటప్పారావు,పాల శ్రీనివాస్,బొట్ట రాజు, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున , సౌత్ ఇన్చార్జ్ గండి బాబ్జి సమక్షంలో,జిల్లా పార్టీ కార్యాలయంలో జాయిన్ అయ్యారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకూ దళితుల పట్ల హత్యలు, వేదింపులు, జరుగుతూనే ఉన్నాయి. దళితులపై జరుగుతున్న ఈ దారుణాలకు సమాధానం చెప్పాలంటే టిడిపి అధికారంలోకి రావాలి.

- బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

## ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు : మాజీ మంత్రి గొల్లపల్లి



ఒక్క చాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రాన్ని వైస్సార్సీపీ ప్రభుత్వం రావణ కాష్టం చేశారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మల్కిపురం గ్రామంలో కొల్లాబత్తుల కుమార్ ఇంటి వద్ద, గ్రామశేఖ అద్యక్షులు జంపన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావులు పాల్గొని వెయ్యి కుటుంబాలను సందర్శించి ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై అభిప్రాయ సేకరణ చేసినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఒక్క చాన్స్ ఇవ్వమని అధికారంలోకి వచ్చిన వైస్సార్సీపీ ప్రభుత్వం అవగాహ లేని పరిపాలన తో, దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాలు అధోగతి పాలైపోయయి అన్నారు. రాజోలు నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి పోయింద న్నారు. గత ఐదు సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఏమి ఉద్ధరించారని ప్రతీ ఇంటికి దౌర్జన్యంగా జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు అంటిస్తున్నారని, ఇంటికి వెళ్లిన వైస్సార్సీపీ నాయకుల పై ప్రజలు ఛీ కొట్టి పంపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో యువకులు, మహిళలు, రైతులు, అసంఘటిత కార్మికులు, వ్యాపారస్తుల జీవితాలు తారుమారు అయిపోయాయి అని అన్నారు. అరవై గ్రామాల్లో 35,098 గృహాలను సందర్శించి సుమారు గా లక్షా నలభై వేల మూడు వందల తొంబై రెండు మందిని ప్రత్యక్షంగా కలిసినట్లుగా తెలియజేసినారు. నియో జకవర్గంలో అత్యధికంగా చేసిన సఖినేటిపల్లి గ్రామ టిడిపి కార్యకర్తలను గొల్లపల్లి అభినందించారు.

## పోలీసుల తీరును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా



పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో వర్మ ఆదేశాలు మేరకు నియోజకవర్గ్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో దళిత సర్పంచ్ ఆత్మ గౌరవాన్ని కాల రాసే విధముగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పిఠాపురం టౌన్ పోలిస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి, నవఖండ్రా వాడ సర్పంచ్ బళ్ల రజని వాణి చేసినటి ఫిర్యాదు హౌస్ ఆఫీస్ వారు స్వీకరించి వైఎస్ఆర్ ఎమ్మెల్యే దొరబాబు మరియు అనుచరులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ రజని వాణి మాట్లాడుతూ మా గ్రామంలో చేసినటి వంటి "గడప-గడపకి వైఎస్ఆర్ ప్రభుత్వం" కార్యక్రమంలో శాసనసభ్యులు పెండెం దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్‌లో, పార్టీలోనే ఉంటున్న నాకు ఏ విధమయిన సమాచారం తెలియజేయ కుండా కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ఎమ్మెల్యే వారిని అడిగినందుకు ఒక దళిత మహిళనని హీనంగా అవమానించి. పబ్లిక్ మీటింగ్ లో అందరూ సమక్షంలో పోలీసులు సాక్షిగా చాతి భాగాన చేయి వేసి నెట్టేయడం జరిగినదని చెప్పి వాపోయారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు గొల్లప్రోలు మాజి జడ్పీటీసీ సభ్యులు మడికి ప్రసాద్ మాట్లడుతూ పిఠాపురం మండలం నవఖండ్ర వాడ గ్రామానికి సంభందించిన దళిత సర్పంచ్ రజనిని, ఆమె సర్పంచ్ అయినప్పటి నుండి ప్రజా ప్రతినిధులు వేదిస్తూ, నియోజకవర్గం కాని, మండల ప్రజాప్రతినిధు కాని ఒక దళిత మహిళా అనే కారణంతో విచక్షణ రహితంగా దుర్భాషాలు మాట్లాడుతూ వేదింపులకు గురి చేస్తున్నారు.

## అమలాపురం నియోజకవర్గం యూనిట్ ఇంచార్జ్‌ల సమావేశం



అమలాపురం నియోజకవర్గం మెట్ల రమణబాబు స్వగృహం వద్ద జరిగిన బూతు,క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌ల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజవర్గ అసెంబ్లీ పరిశీలికులు పెచ్చెట్టి బాబు హాజరైనారు. ఈ సమావేశం నందు ఆనందరావు మాట్లాడుతూ బూతు కమిటీ కన్వీనర్ల యూనిట్ ఇంచార్జ్‌లు కష్టపడి పని చేసి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో చేసిన శబదాన్ని అనుకూలంగా పనిచేసేలా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేలా కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గం పరిశీలికులు పెచెట్టి బాబు అందరు సమయంతో పనిచేసి నియోజవర్గంలో టిడిపి జెండా ఎగిరేలా చేయాలని,బూతు కమిటీ,యూనిట్ ఇంచార్జ్ లు, క్లటర్ ఇంచార్జ్‌లు సమయంతో పనిచేసి సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తీసుకురావాలని సందర్భంగా తెలిపారు. మెట్ల రమణబాబు మాట్లాడుతు ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ సకాలంలో పూర్తి చేయాలని, అందరు సకాలంలో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడలో వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు



కొత్తపేట నియోజకవర్గంలో సైకిల్ స్పీడ్ పెంచింది. ఇప్పటికే నియోజకవర్గ పరిధి పలు గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీలోకి పలు పార్టీలకు సంబంధించిన నాయకులు ఉన్న పార్టీలను వీడి వచ్చిన వారికి స్వాగతం పలుకుతూ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు తెలుగుదేశం కండువా కప్పారు. ఈ క్రమంలో బుధవారం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామం గౌడ, శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పలువురు వైసిపి పార్టీని వీడి, ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు, యువ నాయకులు బండారు సంజీవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనకు చర్మగీతం పాడేందుకు ప్రజలందరూ ఏకతాటి మీదకి వస్తున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కంచుకోటలా మారబోతుందని అన్నారు.

## బీసీల ఆరాధ్యదైవం జ్యోతిరావ్ పూలే విగ్రహం తొలగింపు దుర్మార్గం : రెడ్డి సుబ్రహ్మణ్యం



బీసీల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం తొలగింపు దుర్మార్గం మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం తొలగించి వైసిపి ప్రభుత్వం బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కుడుపూడి సత్తిబాబు మండిపడ్డారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానుభావుడుకి ఇచ్చే గౌరవం ఇదా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఉదయం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా వెదురుమూడి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాళీగా ఉన్న స్థలంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని స్థానిక ప్రజలు ఏర్పాటు చేసి నివాళులర్పించేందుకు ఏర్పాట్లు చేసుకోగా

## టిడ్కో ఇల్లు సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా ఇళ్ళను సందర్శించిన ద్విసభ్య కమిటీ సభ్యులు



జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన టిడ్కో ఇల్లు సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా కొవ్వూరు నియోజక వర్గంలో ద్విసభ్య కమిటీ సభ్యులు టిడ్కో ఇల్లు సందర్శించడం జరిగింది. కొవ్వూరు పట్టణంలో 480 మంది అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు తెలుగుదేశం ప్రభుత్వం కట్టడం జరిగింది .దాదాపు 90% పని కూడా పూర్తి జరిగిపోయింది .ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం మిగతా 10 శాతం పూర్తిచేయకుండా చేతకాని మాటలు, అబద్ధపు మాటలు చెపుతూ పేద ప్రజలని మోసం చేస్తుంది. ఇప్పటికన్నా ఆ టిడ్కో గృహాలని పూర్తి చేసి ఆ లబ్ధిదారులకు న్యాయం చేయాలి అని ద్విసభ్య కమిటీ కంఠమని రామకృష్ణ జొన్నలగడ్డ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన కొవ్వూరు మహిళలు, నాయకులు ,యువత,అభిమానులు, పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

మా నమ్మకం నువ్వే జగనన్న పేరుతో జరుగుతున్న స్టిక్కర్ల కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నేతలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉమ్మడిగా పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి జగన్, పార్టీ గుర్తు ఉన్న స్టిక్కర్లను ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు ఎలా ఇళ్లకు అంటిస్తారు.

– బోండా ఉమ, మాజీ ఎమ్మెల్యే



# రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు



రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్ లకు, బూత్ లెవల్ కన్వీనర్లకు, మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశాలలో భాగంగా ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో క్లస్టర్(8) పఠాన్ సమద్ ఖాన్, క్లస్టర్ (11)మద్దిబోయిన శివ నేతృత్వంలో ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు యాక్టివ్‌గా ఉండాలని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని, ప్రతి బూత్ కన్వీనర్ తమ పరిధిలోని ఓట్లను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ఏదైనా ఓటు తొలగించిన ఎడల అధికారులకు ఫిర్యాదు చేసి ఆ ఓట్లను మరల అదే పోలింగ్ బూత్‌లోకి వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం కింద ఎవరెవరు ఏ స్థాయిలో నిర్వహించారో తెలుసునని, ఓటర్ల పరిశీలన, హౌస్ మ్యాపింగ్ సహా ఇతర కార్యక్రమాల్లో పుంజుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, 2022 ఓటర్ల జాబితాలే కాదు! 2023 జాబితాను సరిచూసుకోవాలని, ఓటర్లు ఎవరెవరు అందుబాటులో ఉన్నారు.. లేని వారి పేర్లు జాబితాలో ఉంటే వాటిని గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రజలలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.



గత 15 సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో తెనాలి పట్టణ 18వ వార్డులోని మర్కస్ మస్జీద్ కి 100000/- చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్.

## 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



మంగళగిరి నియోజకవర్గంలో 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన మండల వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈపూరి రవితో పాటు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. మంగళవారం రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈపూరి రవి బాబు సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణాయపాలెం గ్రామస్తులు ఎం.ఎస్ రాజుకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవల రవికిరణ్ అధ్యక్షతన,సభ పరిచయం మంగళగిరి మండల పార్టీ ప్రధానకార్యదర్శి మల్లవరపు వెంకటరావు,సభ అధ్యక్షులు గుంటూరు జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు నిర్వహించటం జరిగింది.



గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకల్లో పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కేక్ కట్ చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ తదితరులు.



తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి మూల్పురి సాయి కళ్యాణి గారి కుటుంబ సభ్యులను హనుమాన్ జంక్షన్ లో వారి స్వగృహము నందు పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు.

## ప్రత్తిపాటి పై కేసు నమోదు

### నోటీసులు అందించిన పోలీసులు

ఇటీవల నవంబర్ 14వ తారీఖున పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ఆక్వా రైతు పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న కారణంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పోలీసులు ప్రత్తిపాటి నివాసం వద్దకు వచ్చి నోటీసులు అందించారు. తాము పిలిచినప్పుడు విచారణాధికారి ముందు హాజరుకావాలని వారు ప్రత్తిపాటికి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆక్వా రైతు పోరుబాటలో పాల్గొనడం తీవ్రమైన నేరంగా రాష్ట్ర ప్రభుత్వం తనపై కేసులు నమోదు చేయడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా అభివర్ణించారు.



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 282 రోజులుగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్నదాన మహా యజ్ఞం. వత్సవాయి మండలం కొత్త వేమవరం గ్రామవాస్తవ్యులు చలమాల ధనుంజయ పేరున వారి అల్లుడు అద్దంకి ఓంకారబాబు నాగమల్లేశ్వరిల వితరణతో అన్నా క్యాంటీన్ లో అన్నప్రసాదం ఏర్పాటు చేసారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇసుక రేటు పెంచి భవన నిర్మాణ కార్మికులను పొట్టన జగన్. జగనన్న నువ్వే మా నమ్మకం అంటూ ఇంటింటికి స్టిక్కర్‌లు అతికిస్తున్నారు. నమ్మకం నిలబెట్టుకోలేని జగన్ స్టిక్కర్లు అంటించడం విడ్డూరంగా ఉంది.
– కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## చంద్రబాబు సీఎం అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా సాధన : కందుల నారాయణరెడ్డి



చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి మరియు మార్కాపురం జిల్లా సాధన అని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , కందుకూరు టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర 17వ రోజు మార్కాపురం మండలంలోని పెదనాగుల వరం. దరిమడుగు ఇడుపూరు రాజుపాలెం గ్రామాల్లో ప్రజల నీరాజనాల మధ్య సాగింది. మొదటగా పెదనాగులవరంలో వైసీపీ నుండి తురక కుమార్ బాబు. ఓర్సు చిన్న వెంకటేశ్వర్లు. ఓర్సు బోడియ్యా, తురక శ్రీనయ్య, ఓర్సు కృష్ణా రైతుల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తర్వాత పాదయాత్ర దరిమడుగు గ్రామంలో భారీగా ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం ఇడుపూరు గ్రామంలో పాదయాత్ర చేసి రాజు పాలెం లో ఈరోజు పాదయాత్ర ముగిసింది. కందుకూరు టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాదయాత్రకు రాజుపాలెం గ్రామంలో సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వం నిత్యవసర వస్తువులు కరెంట్ చార్జీలు లిక్కర్ ఛార్జిలు సిమెంటు ఇసుక పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అమాంతం పెంచేసి ప్రజల నడ్డి విరిచారని రాష్ట్రాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారని ఇక ఈ పశ్చిమ ప్రకాశం ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసింది శున్యమని ఆయన గుర్తు చేశారు.

## ప్రకాశం జిల్లాలో చంద్రబాబు పర్యటన రూట్ మ్యాప్ పరిశీలన : నూకసాని బాలాజీ



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్ ను తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రవి యాదవ్, రాబిన్ శర్మ టీం నుంచి రవీంద్రలతో కలసి ఆయా నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలతో కలిసి పరిశీలించారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో జిల్లాలోని గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుందని నూకసాని బాలాజీ తెలిపారు.

**గిద్దలూరు పర్యటన** : 19 వ తేదీ న గిద్దలూరు నియోజకవర్గం లో చంద్రబాబు నాయుడు పర్యటన మొదలవుతుంది. మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో కలసి ఆ నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడి పర్యటన రూట్ మ్యాప్ పై ఒక అవగాహనకు వచ్చినట్లు నూకసాని బాలాజీ తెలిపారు. ముత్తముల అశోక్ రెడ్డితో మరోసారి చర్చించి సభ జరిగే ప్రదేశాలను నిర్ణయిస్తామని నూకసాని బాలాజీ తెలిపారు.

**మార్కాపురం పర్యటన** : 20 వ తేదీన మార్కాపురం లో చంద్రబాబు నాయుడి రోడ్ షో, సభలు జరిగే ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి తో కలసి నూకసాని బాలాజీ పరిశీలించారు. కందుల నారాయణ రెడ్డి పాదయాత్రలో ఉన్న కారణంగా తదుపరి ఆయన తో చర్చించి వేదికలను నిర్ణయిస్తామని నూకసాని బాలాజీ తెలిపారు.

**ఎర్రగొండపాలెం పర్యటన** : 21 వ తేదీన చంద్రబాబు నాయుడి వై.పాలెం పర్యటన కు సంబంధించి రోడ్ షో, సభలు జరిగే ప్రదేశాలను నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఏరీక్షన్ బాబుతో కలసి నూకసాని బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ విలేకరులతో మాట్లాడుతూ మూడు బహిరంగ సభలు రాష్ట్రానికి ఆదర్శం కావాలని, ప్రకాశం జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభలను జయప్రదం చేయాలి కోరారు. ప్రతి ఒక్కటీడీపీ కార్యకర్త కదలి రావాలని నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తరాలు మారినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ : మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు నియోజకవర్గంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావును తరాలు మారినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం పరిధి లోని కోట పట్టణంలోని షాదీమంజిల్ నందు మంగళవారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. అనంతరం పాశిం సునీల్ కుమార్ సామాజిక సేవ చేస్తోన్న ముగ్గురిని శాలువా కప్పి, మెమెంటో లందించి, పూలమాలలు వేసి ఎన్టీఆర్ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన వైద్య శిభిరం లో సుమారు 250 మందికి నారాయణ వైద్యాశాల వైద్యనిపుణులు, సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. నారాయణ ఆసుపత్రి వైద్య సిబ్బందికి,వారితో మాట్లాడి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ కి అభినందనలు తెలిపారు.



వెంకటగిరి పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డితో కలసి పాల్గొన్న వెంకటగిరి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



గూడూరు పట్టణంలో నేటి నుండి టౌన్ నందు చెబట్టబోతున్న ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర పై పార్టీ కార్యాలయం నందు పట్టణం నాయకుల తో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## యర్రగొండపాలెం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు , యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు శ్రీ గోనుగుంట్ల కోటేశ్వరావు, ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## రాయలసీమ



రాష్ట్రంలో దాదాపు నాలుగేళ్ళ పాలనలో సీఎం జగన్ గత ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చుకోవడం, భవనాలకు రంగులు వేయటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యం. మైన్, వైన్, ఇసుక, భూ ఆక్రమణకు ఆజ్యం పోసి కోట్లు దండుకుంటున్నారు.
- గౌరుచరిత, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే

# రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి: భూమా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల జమ్మలమడుగు జాతీయ రహదారి అలైన్మెంట్ లో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలనీ నంద్యా ల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ మాజీ ఎం ఎల్ ఏ భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన రైతునగరం కానాల రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. గతంలో ఇక్కడ 20అడుగుల పొలం రాస్తా వుందని ఈ రస్తాని కలుపుకుని రోడ్ అలైన్ మెంట్ చెయ్యాలని దానివల్ల రైతులు పెద్దగా నష్టం వుండదని కలెక్టర్ కు భూమా వివరించారు.. జాతీయ రహదారికి ఎగువున దిగువున వైసిపి నేతల రియల్ వెంచర్లు పొలాలు కు మేలు కలిగేలా చిన్న రైతులకు అన్యాయం జరిగేలా అలైన్మెంట్ చేశారని భూమా కలెక్టర్ కి విన్నవించారు. కలెక్టర్ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని భూమా డిమాండ్ చేశారు..భూమా వెంట కానాల రైతు నగర్ రైతులు వున్నారు

# ఆర్థిక సంక్షోభం దిశగా ఆంధ్రప్రదేశ్

### ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోతుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నాడు సంబేపల్లమండలం లోని దుద్యాల పంచాయితీ.చిన్నకోడి వాండ్లపల్లె, రెడ్డివారిపల్లె, వడ్డేపల్లె ,మహ్మద్ నగర్ ,హరిజనవాడ, కోటకాడ పల్లె,మోపురం పల్లె, ఈడీగా పల్లె ,మాలపల్లె ,పిచ్చిగుంటపల్లె ,ఒదేటి వాండ్లపల్లె ,వడ్డెవాండ్ల పల్లె బయన పల్లె ,కొత్తపల్లె ,పూజరివాండ్ల పల్లెలలో రాష్ట్రానికి ఇదేమి కర్మ, రచ్చబండ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నిర్వహించారు.



మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజిపేట మండల కొమ్ములూరు పంచాయతీలోని వెంకటాపురంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించిన మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నంద్యాల సుబ్బయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి దామోదర్ రెడ్డి, రాజోలి చెన్నారెడ్డి, పోతుల శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టీడిపి తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి




తిరుపతి రూరల్ మండలం, ఉమ్మడి మంగళం పంచాయితీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని మొదలుపెట్టిన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని. ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కుంటున సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న కార్యక్రమం. ప్రజలు, కార్మికులు, కర్షకులు కళ్లలో ఆనందం తొనికిసలాడుతోంది. "నాని" అన్న వచ్చాడు... సమస్యలు తీరుస్తాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో మన కష్టాలు తీరిపోతాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం ఉప్పలపాడు, కులూరు గ్రామంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి.

## ఆర్మీ జవాను నరసింహారెడ్డి పై దాడి హేయం

### శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు



ధర్మవరం నియోజకవర్గం తుమ్మల గ్రామంలో పోతులయ్య స్వామి గావుల మహోత్సవానికి పరిటాల శ్రీరామ్ ను ఇంటికి ఆహ్వానించారు పరిటాల శ్రీరామ్ ఇంటికి వచ్చి పోయినా తరువాత పరిటాల శ్రీరామ్ ను ఇంటికి పిలిపిస్తావా నీ అంతు చూస్తాం అని ఆర్మీ జవాను నరసింహారెడ్డి పై విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగింది. దేశ రక్షణకు ప్రాణాలర్పించే ఆర్మీ జవానుపైనే వైసిపి నాయకులు దౌర్జన్య కాండ సాగించారు. కావున వైసిపి రౌడీలను వెంటనే అరెస్టు చెయ్యాలి లేనిపక్షంలో జిల్లా ఎస్సీ సెల్ విభాగం ద్వారా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి ఇంటి ముట్టడిస్తామని హెచ్చరించారు.

## టిడిపి గెలుపునకు మరింత కృషి చేయాలి: దొమ్మలపాటి రమేష్

మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు క్లస్టర్, యూనిట్, భూత్ ఇన్చార్జిలా సమీక్ష సమావేశం లో మదనపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు టెలిగ్రామ్ లోని మై టిడిపి బాట్ లో వారి వారి మెంబర్ యాక్సెస్ ద్వారా వారికి నిర్దేశించిన కార్యక్రమా ల్ని అప్లోడ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పార్టీ కష్టకాలంలో పార్టీ కోసం పనులు చేసిన వారికే రేపు పార్టీ అధికారంలోకి రాగానే పదవులు వాటి అంతటవే కష్టపడిన వారిని వెతుక్కుంటూ వస్తాయని చెప్పారు. ఎలాగైతే మొన్న జరిగిన జోన్ 4 మీటింగ్ లో భాగంగా మదనపల్లి నియోజ కవర్గ క్లస్టర్ 9 ఇన్చార్జ్ సీతప్పని ఎలాగైతే ప్రశంసించారో అలాగే ప్రతి ఒక్క కష్టపడే కార్యకర్త నాయకులకు గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని తెలియచేశారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కులవృత్తులదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మీ అందరి ఆశీస్సులతో రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నా.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది: ఎమ్మెల్యే గోరంట్ల



రాష్ట్రంలో అరాచక పాలన, పోలీసు రాజ్యం నడుస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. బుధవారం రాజమండ్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ పాలనకు పోలీసు అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. అలాంటి పోలీసు అధికారుల చిట్టా సిద్ధం చేస్తున్నామని టీడీపీ అధికారంలోకి వచ్చాక వారందరి సంగతి తేల్చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా పనిచేయాలన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఎలా అని గోరంట్ల ప్రశ్నించారు. రాష్ట్రంలో శాండ్, ల్యాండ్, వైన్, మైన్లో జగన్ సరికొత్త దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. రామోజీరావు నిర్వహించే మార్గదర్శిపై ఫిర్యాదులు లేకపోయినా సిఐడి అధికారులను పంపించి ఆయనను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను వేధించి సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని గోరంట్ల విమర్శించారు. వైసీపీ సర్పంచులు, జడ్పీటీసీలే తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాజమండ్రిలో మే నెలలో టీడీపీ మహానాడు భారీ స్థాయిలో నిర్వహించి జగన్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని చెప్పారు. ఇక రాజమండ్రి నగరపాలక సంస్థ అధికారులు అమృత పథకంలో కాలువలు నిర్మించకుండా నిధులన్నీ కంబాల పార్కు వివేకానంద సెంటర్ లో ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. కాలువలు నిర్మించకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



## రాష్ట్ర ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేస్తోంది: సుంకర పావని

రాష్ట్ర ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేసి పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా రవాణా చేస్తోందని, ఈ మద్యం బారి నుండి ప్రజలను రక్షించేందుకు, ప్రభుత్వ మద్యం విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ప్రజలు, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని కాకినాడ మాజీ మేయర్, కాకినాడ పార్లమెంట్ అధ్యక్షురాలు సుంకర పావని విమర్శించారు. బుధవారం కాకినాడ గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా బ్రాందీ షాప్ వద్ద టీడీపీ మహిళల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్యం బాటిలను బద్దలు కొట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జగన్ తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్య నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక దశలవారీగా మద్యం అమ్మకాలు పెంచుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఏటా రాష్ట్రానికి మద్యం అమ్మకాల ద్వారా రూ. 6700 కోట్లు ఆదాయం వస్తే, ప్రస్తుతం రూ. 16, 500 కోట్లు ఆదాయం వస్తోందని అధికారులు అంచనా వేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాగుబోతులను కుదువబెట్టి బ్యాంకు నుండి రూ. 35 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మడమే అందుకు కారణం అన్నారు. తాగుడుకు బానిసైన వారు ప్రభుత్వం అమ్మే నకిలీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేపల ప్రశాంతి టిడిపి మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయదుర్గం ఎమ్మెల్యే వాడిన భాషను తన విజ్ఞతకే వదిలేస్తున్నా: మాజీ మంత్రి కాల్వ

టీడీపీ ప్రభుత్వంలో తాను రాయదుర్గం ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాలుగేళ్ల పనితీరుపై చర్చించడానికి రావాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రరెడ్డికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వీడియో ద్వారా మంగళవారం ప్రతి సవాల్ విసిరారు. తేదీ, సమయం, ప్రదేశం చెప్తే రావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తాను ఒక్కడినే వస్తానని చెప్పారు. తనపై ఎమ్మెల్యే కాపు వాడిన భాషను తన విజ్ఞతకే వదిలేస్తున్నాని పేర్కొన్నారు.

## తుళ్లూరు మండలంలో ప్రారంభమైన సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర



తాడికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ చేపట్టిన సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర రాజధాని ప్రాంతమైన తుళ్ళూరు మండలం వెంకట పాలెం గ్రామంలో బుధవారం ఉదయం ప్రారంభమైంది. తొలుత వెంకటపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటపాలెం గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రావణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమని ధైర్యంగా ఉండాలన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా చంద్రబాబు



శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంగడి మురుగయ్య కరోనాతో మృతి చెందాడు. మురుగయ్య కుటుంబ సభ్యులను శాంతిపురం పర్యటనలో చంద్రబాబునాయుడు పరామర్శించి వాళ్ళ కుటుంబ సభ్యులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. బుధవారం మురుగయ్య కుమార్తె వివాహానికి తెలుగుదేశం పార్టీ తరుపున 2 లక్షల రూపాయలను టీడీపీ నాయకులు అందజేశారు. ఈకార్యక్రమంలో చంద్రబాబు పిఏ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండలపార్టీ అధ్యక్షులు విశ్వనాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'చెత్త'పన్నులతో ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం



మారుతి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి, టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వములో బుధవారం మైదుకూరు మున్సిపాలిటీ 6వ వార్డు నందు క్లస్టర్ ఇంచార్జి పాశం మారుతి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యావసర ధరలు, ఇంటి పన్ను, చెత్త పన్నులు పెంచి, ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసిందని, జగన్ పాలనలో ప్రజలకు ఒక్క సంక్షేమం కూడా అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు తెదేపా పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, క్లస్టర్ ఇంచార్జి ఆకుల క్రిష్ణయ్య, మైదుకూరు మైనార్టీ అధ్యక్షులు పాల మాబూ, పార్లమెంటు కార్యదర్శి షరీఫ్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్, 3వ వార్డు నాయకులు ప్రభాకర్, మేకల చిన్నా, మైనార్టీ అధికార ప్రతినిధి అల్తాఫ్, 6వ వార్డు షరీఫ్, అంబవరం షరీఫ్, ఖాసిం పీర, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

శృంగవరపుకోటలో...

శృంగవరపుకోట మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. అనంతరం శివాలయం వీధిలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులు తెచ్చుకుంటారనీ అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు..

# సంపాదకీయం

పార్టీ పాటలు

## అప్పుల కుప్పలపై అబద్ధాల పరదాలు

గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వంలోనే అప్పులు తక్కువ చేసాం. అయినా సంక్షేమ పథకాలు బ్రహ్మాండంగా అమలు చేస్తున్నాం. సీఎం జగన్ ఎప్పుడు చెప్పే మాట ఇది. కానీ, కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన వివరాలు గమనిస్తే జగన్ చెప్పే అబద్ధాలలో ఇది కూడా ఒకటిగా నిరూపితమైంది. జగన్ చేసే మోసాల్లో ఇది కూడా భాగమని కేంద్ర ఆర్థిక శాఖాధికారుల మాటలతో తేలిపోయింది. 2022బి23 ఆర్థిక సంవత్సరం రాష్ట్రాల బడ్జెట్లను అధ్యయనం చేసి రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన నివేదిక ప్రకారం 2019 మార్చి నాటికి రాష్ట్రం అప్పులు 2,64 451, కానీ అవి ఇప్పుడు ఏకంగా రూ 4,42,442 కోట్లకు చేరుకుంది. అప్పు చేస్తే గానీ గడవని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. జీతాలు వలన పెన్షన్లు చెల్లించాలన్న అప్పులు చేయాల్సిందే. ప్రభుత్వం చేసిన అప్పులతో సమానమైన రుణాలను కేవలం మూడేళ్లలోనే జగన్ సర్కార్ చేసేసింది. ఇవి కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, స్పెషల్ పర్పస్ వెహికల్ వంటి సంస్థల పేరిట 2021 22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.6,280.74 కోట్లు అప్పు చేసిందని, 2022.23 లో రూ 13.8 .వేల కోట్లు అప్పులు చేసే అంచనాలు ఉన్నాయని కేంద్రం చెప్పిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వ బండారాన్ని తేట తెల్లం చేస్తున్నది. ఇవన్నీ తెలిసి కూడా సీఎం జగన్ పదే పదే బుకాయించడం ఆయనకే చెల్లింది. అంతే కాదు గదా ఏడాది మార్చినాటికే రాష్ట్ర విద్యుత్ సంస్థలకు ఆయా ప్రభుత్వ శాఖల నుంచి రూ.9,126 కోట్లు రావాల్సి ఉంది. సబ్సిడీల రూపంలో మరో .రూ.3178 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్న నిజాన్ని కూడా ఆర్థిక శాఖ సహాయ మంత్రి కూడా రాజ్యసభలో వెల్లడించారు. ఈ లెక్కలు చూస్తుంటే రాష్ట్రప్రభుత్వం పూర్తిగా పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయిందని వేరే చెప్పనక్కర లేదు. నిజానికి కేంద్ర అనుమతితో ఆర్బీఐ నుంచి తెచ్చిన అప్పులతో పాటు కేంద్రానికి తెలియకుండా కార్పొరేషన్ల పేరుతో చేస్తున్న అప్పులతో కలిపితే మొత్తం రుణభారం తొమ్మిది లక్షల కోట్ల రూపాయలకు దాటేసిందని గణాంకాలు చెబుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గాను బాండ్లు జారీ చేసి రూ. 6.236 కోట్లు అదనపు బడ్జెట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందట. ఇన్ని అప్పులు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఎందుకు సకాలంలో ఇవ్వడం లేదో అర్థం కావడం లేదు. ఈ అప్పులన్నీ బటన్లు నొక్కి పంపిణీ చేయడానికి సరిపోతున్నాయా?
అనే విషయం అర్థం కాకుండా ఉంది. వివిధ కారణాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 205 కోట్ల రూపాయలు అప్పు చేస్తున్నదంటే ఆశ్చర్యం కలుగుతుంది. అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావిస్తే అప్పుల అస్సలు చేయడం లేదని ఆర్థిక మంత్రి బుగ్గలు బుకాయిస్తుంటారు. కార్పొరేషన్ల పేరుతో అందిన చోటల్లా అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని గోప్యంగా ఉంచుతోంది.రుణాల విషయం చర్చకు వస్తే వైసీపీ నేతలు ఎవరు స్పష్టంగా సమాధానం చెప్పకుండా తక్కువగానే అప్పులు చేశామంటూ కాలర్ ఎగరేసి చెప్పడం చూస్తే ఆ మాటల్లోనే దొల్లతనం, ఈ దొరబాబుల అహంకార ధరణి బహిర్గతం అవుతోంది. జగన్ చెప్పే అబద్ధా లు అని ప్రజలు నమ్మేస్తారని అను కోవడం పొరపాటే అవుతుంది.

# క్రైమ్ థ్రిల్లర్‌ను తలపించేలా వివేకా హత్యకేసు

వివేకాను సునీల్ యాదవ్ చంపాడన్న భాస్కర్ రెడ్డి వాదనపై జగన్ ఏంచెబుతాడు? వివేకాహత్యకేసు దోషుల్ని శిక్షించకుండా వాళ్లుచంపారు.. వీళ్లు చంపారని దుష్ప్రచారం చేస్తూ జగన్ ఎన్నాళ్లు పబ్బం గడుపుకుంటాడు? జగనే మానమ్మకం..జగనే మా భవిష్యత్ అని చెప్పాల్సింది ప్రజలు కాదు.. ఆయన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల, మరోచెల్లి సునీత, తెలంగాణ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు జగన్ కు, అతనిప్రభుత్వానికి నిజంగా సిగ్గుచేటే. వివేకానందరెడ్డి హత్యకేసు వ్యవహారం క్రైమ్ థ్రిల్లర్ ను తలపించేలా రోజుకో మలుపుతిరుగు తోందని, ప్రతిపక్షనేత ఉన్నప్పుడు వివేకాను చంద్రబాబే చంపించాడని జగన్ ప్రజల్ని న మ్మించడానికి ప్రయత్నించాడని, హత్యకేసువిచారణపై సీబీఐ దర్యాప్తుకోరిన జగన్ తరువాత కోర్టులో వేసిన పిటిషన్ కూడా వెనక్కుతీసుకున్నాడని, నిన్న వై.ఎస్.భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్లో తనతల్లిని వేధించాడని, సునీల్ యాదవ్ వివేకాను చంపాడని కొత్తవాదన తెరపైకి తెచ్చారని టీడీపీఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్యకేసుని తనస్వార్థానికి వాడుకొని, రాజకీయంగా ఎదగడానికి చంద్రబాబుపై, టీడీపీపై అభాండాలు వేసిన జగన్ ఇప్పటికైనా తనతప్పు ఒప్పుకొని టీడీపీ అధినేతకు బహిరంగక్షమాపణ చెప్పాలి. "వివేకాను చంద్రబాబునాయుడే చంపించాడని, టీడీపీనేతల భాగస్వామ్యం కూడా హత్యలో ఉందని దుష్ప్రచారంచేసి, అధికారంలోకి వచ్చిన జగన్ తనబాబాయ్ ను ఎవరు హత్యచేశారో చెప్పాలి. అధికారంలోకి రావడానికి హత్యజరిగిన సమయంలో చంద్రబాబుపై జగన్ అభాండా లు వేశాడు. తనసాక్షిపత్రికలో కట్టుకథలతో, నీతిమాలిన ప్రచారం చేయించాడు. వివేకాహత్య కేసు దర్యాప్తు సిట్ వల్ల కాదని, సీబీఐతో విచారణ జరిపించాలంటూ హైకోర్టు లో పిటిషన్ వే శాడు. ముఖ్యమంత్రి అయ్యాక మరలా సీబీఐ విచారణ అక్కర్లేదంటూ పిటిషన్ వెనక్కుతీసు కున్నాడు. చంద్రబాబు నిజాయితీపరుడైన అధికారి నేతృత్వంలో నియమించిన సిట్ ను ముఖ్యమంత్రి హెూదాలో జగన్ నీరుగార్చాడు. హైకోర్టు ఆదేశాలతో వివేకాహత్యకేసు విచారిస్తు న్న సీబీఐ అధికారుల్ని తన అధికారంతో ఇబ్బందులుపెట్టాడు. పోలీసులతో వారిపై తప్పు డుకేసులు పెట్టించాడు. చేయాల్సిందంతా చేసి, విచారణను అడ్డుకున్న జగన్, అతని బృం దం ఇప్పుడు వివేకాను సునీల్ యాదవ్ హత్యచేశాడనే కొత్తవాదన తెరపైకి తెచ్చింది. ఇవన్నీ గమనిస్తే వివేకాహత్యకు చంద్రబాబుకి, టీడీపీకి ఎలాంటి సంబంధంలేదని జగన్మోహ న్ రెడ్డి అతనిప్రభుత్వమే ఒప్పుకున్నట్టైంది. కేవలం అధికారంచేజిక్కించుకోవడానికే జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబుపై అభాండాలు వేసి, అసత్యఆరోపణలు చేశాడనికూడా తేలిపోయింది. చేసిన తప్పు ఒప్పుకొని ఇప్పటికైనా జగన్, చంద్రబాబుకి బహిరంగక్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. అత్యంత రహస్యంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనపార్టీకి చెందిన ఫలానా ఎమ్మెల్యేలు క్రాస ఓటింగ్ కు పాల్పడ్డారని కేవలం ఒక్కరోజులోనే కనిపెట్టి, వారిని శిక్షించిన జగన్, 4ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి సొంత బాబాయ్ ని హత్య చేసిన వారిని ఎందుకు శిక్షించలేకపోయాడు? వివేకాహత్యకేసు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో జగన్ కు బాగాతెలుసు. అన్నీ తెలిసే అసలు దోషుల్ని కాపాడుతున్న జగన్ నైజాన్ని ప్రజలంతా తెలుసుకోవాలి. ఏప్రియల్ నెలాఖరులోపు వివేకాహత్యకేసుకు సంబంధించిన ఛార్జ్ షీట్ ను పూర్తిచేయాలని సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించింది. మిగిలిన 18రోజుల్లో సీబీఐ వివేకాహత్యకేసు విచారణను ఎలాపూర్తిచేస్తుందో, దోషుల్ని ఎలా శిక్షిస్తుందో అనే అనుమానం తెలుగుప్రజలందరికీ ఉంది. వివేకాహత్యకేసు వెనకున్నసూత్రధారులు, పాత్రధారులు ఎవరో జగన్ కుబాగా తెలుసు. అన్నీ తెలిసి వివేకాహత్యకేసు విచారణను జగన్ ఎందుకు అడ్డుకుంటున్నాడో, తన అధికార బలంతో సీబీఐని ఎందుకు భయపెడుతున్నాడో కూడా ప్రజలకు చెప్పాలి. సొంత బాబాయ్ హత్యను రాజకీయంగా వాడుకొని లబ్ధిపొంది, దాన్ని ఇతరులపైకి నెట్టి, అసలుహంతకుల్ని కాపాడాలనిచూస్తున్న జగన్ నైజాన్ని కూడా ప్రజలు గమనించాలి. జగనే మాభవిష్యత్.. జగనే మా నమ్మకం అనిచెప్పాల్సింది ప్రజలు కాదు.. ఆయన తల్లి విజయమ్మ.. చెల్లిషర్మిల... వివేకాకూతురు సునీత. పులివెందులలో చిన్నరోడ్డు వేయించుకోలేని జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తానంటే ప్రజలు ఎలా నమ్మాలి? హరీశ్ రావు వ్యాఖ్యలు నిజంగా జగన్ కు సిగ్గుచేటే. జగనన్నే మానమ్మకం.. జగనన్నే మా భవిష్యత్ అనిచెప్పాల్సింది ప్రజలుకాదు. జగన్ తల్లి విజయమ్మ, ఆయన చెల్లి షర్మిల, బాబాయ్ కూతురు సునీతలు చెప్పాలి. వారు జగన్ నువిశ్వసిస్తున్నామని, నమ్ముతున్నామని, అతనిపై తమకు నమ్మకంఉందని, అతనే మాకు భవిష్యత్ అని చెబితే ప్రజలుకూడా సంతోషిస్తారు. రాష్ట్రం నుంచి ఉపాధికోసం తెలంగా ణకు వెళ్లిన వారినిఉద్దేశించి, అక్కడి మంత్రి హరీశ్ రావుచేసిన వ్యాఖ్యలపై జగన్ ఏం సమాధానంచెబుతాడు? ఆంధ్రావాళ్లను ఉద్దేశించి ఏపీలో ఓట్లు తొలగించుకొని తెలంగాణ లో ఓట్లు నమోదుచేయించుకోండి... ఆరాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధిలేదన్న హరీశ్ రావు వ్యాఖ్యలు జగన్ ప్రభుత్వానికి నిజంగా సిగ్గుచేటే. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కల్లలు గానే మిగిలాయి. రెండున్నరేళ్లక్రితం కేంద్ర గ్రామీణ సడక్ యోజన పథకం కింద పులివెందుల నియోజకవర్గానికి మంజూరు అయిన రోడ్డునిర్మాణం రెండేళ్లైనా ఎందుకు పూర్తిచేయలేకపో యారు? కాంట్రాక్టర్లు ఎవరూ పనులుచేయడానికి ఎందుకు రావడంలేదు? రెండేళ్లైనా తననియోకవర్గంలో రోడ్డు వేయించుకోలేకపోవడం జగన్ చేతగానితనం.. ఈ ప్రభుత్వ అసమ ర్థత అనేచెప్పాలి. రోడ్లు వేయించలేని ముఖ్యమంత్రి, ప్రజల్ని ఉద్ధరిస్తాను.. నన్నునమ్మండి అనిచెప్పడం నిజంగా వారినిమోసగించడమే. పులివెందులనే అభివృద్ధి చేయలేని జగన్.. రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారు." అని రామ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు.



భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి
ఎమ్మెల్సీ



ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రజానీకం అభిప్రాయానికి వచ్చారు. రాష్ట్ర ప్రజలు జగన్ పాలనపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీదే అధికారం.

- పత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

## కళ్యాణి అరెస్టుపై డిజిపికి అనిత లేఖ



టీడీపి మహిళా నేత ముల్పూరి కళ్యాణి అక్రమ అరెస్టుపై చర్యలు కోరుతూ జాతీయ మహిళా కమిషన్, డీజీపీకి తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత లేఖ రాశారు. గత మూడున్నరేళ్లలో డ్రగ్స్ నేరాలకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారిందన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంతో పాటు మహిళలపై నేరాలు, అఘాయిత్యాలు క్రమంగా పెరుగుతున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నేరాల నియంత్రణకు బదులుగా ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటోందని మండిపడ్డారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాలు దాడి చేస్తే టీడీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. తెలుగు మహిళా నాయకురాలు ముల్పూరి కళ్యాణిని నిందితురాలిగా చేర్చారన్నారు. ఏప్రిల్ 10న గన్నవరం, హనుమాన్ జంక్షన్ పోలీసులు కళ్యాణి ఇంట్లోకి చొరబడి ఆమెను బలవంతంగా తీసుకెళ్లారని.. దుస్తులు మార్చుకునేందుకు కూడా అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమక్షంలోనే దుస్తులు మార్చుకోవాలని బలవంతం చేశారన్నారు. ఇది తన వ్యక్తిగత స్వేచ్ఛా హక్కును తీవ్రంగా ఉల్లంఘించడమే అని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం, పోలీసులు మహిళలపై నేరాలు కట్టడి చేసే బదులు ప్రతిపక్ష టీడీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోసుకుంటున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కళ్యాణి అక్రమంగా అరెస్టు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనిత లేఖలో పేర్కొన్నారు.



ఇటీవల అక్రమంగా అరెస్ట్ అయినా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణిని విజయవాడ జైలుకి వెళ్లి పరామర్శించి-ధైర్యం చెప్పిన కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, గొతు శిరీష, దేవినేని ఉమా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

## పాపాలన్నీ చేసి ఇళ్లకు స్టికర్లా: దేవినేని




ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో మాజీ సర్పంచ్ సూరనేని సూరిబాబు వర్ధంతిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ.. కొత్తూరు తాడేపల్లి, వేమవరం, నైనవరంలో అక్రమంగా గ్రావెల్ తోలకాలు జరిగినట్లు అధికారులు నివేదిక అందజేశారన్నారు. అధికారులు ఇచ్చిన నివేదిక పై ఇప్పుడు ఏం సమాధానం చెబుతావని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను ప్రశ్నించారు. ఇంకా దేవినేని ఉమ మాట్లాడుతూ.. "కొండపల్లి అడవిలో గ్రావెల్ అమ్ముకుంది ఎవరు? అధికారులు ఫైన్ వేస్తే కట్టింది ఎవరు? అటవీ అధికారులను బదిలీ చేయించింది ఎవరు? తప్పు చేయకపోతే రూ.10 లక్షలు ఫైన్ ఎందుకు కట్టారు? మీ బామ్మరిది.. నీ బినామీ కాదా? అక్రమార్కులను అరెస్ట్ చేసి.. జైల్లో పెట్టాలి. రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద 10 రెట్లు వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేయాలి. నీ రాజీనామా డ్రామాలు కట్టిపెట్టి ఎమ్మెల్యే సమాధానం చెప్పు. నువ్వు, మీ పార్టీ నాయకులు తప్పు చేసినట్టు రుజువు అయింది. మైలవరం నియోజకవర్గంను దోచుకోవడానికే ఆగర్భ శ్రీమంతుడు అనే ముసుగు వేసుకొని వసంత ఎమ్మెల్యే అయ్యాడు. పాపాలన్నీ చేసి ఇళ్లకు స్టిక్కర్‌లు వేస్తే ప్రజలు హర్షించరు. ఎమ్మెల్యే అతని అనుచరులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు.

## పార్టీ గెలుపునకు మరింత కృషి చేయాలి



తెలుగుదేశం పార్టీ గెలుపునకు మరింత కృషి చేయాలని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ పిలుపు నిచ్చారు. మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం క్లస్టర్, యూనిట్, భూత్ ఇన్చార్జిల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు టెలిగ్రామ్‌లోని మై టిడిపి బాట్‌లో వారి వారి మెంబర్ యాక్సెస్ ద్వారా వారికి నిర్దేశించిన కార్యక్రమాల్ని అప్లోడ్ చేస్తూ.. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వైసీపీకి ఇలా చూపించే దమ్ముందా



ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమలో ఉండే ముస్లింల పవిత్ర హజ్ యాత్ర కార్యక్రమాలకు అతి సులభంగా చేసుకోవాలని కడపలో రూ. 28 కోట్ల వ్యవంతో హజ్ హౌస్ భవనం నిర్మిచడం జరిగిదని ఇలాంటి భవనాలు వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన దాఖలాలు లేవని ఇలా వైసిపి నాయకులు సెల్ఫీ తీసి ఫోటోలు పెట్టే దమ్ముందా అని తెలుగుదేశం పార్టీ కడప ఇన్‌చార్జి అమీర్ బాబు ప్రశ్నించారు. బుధవారం చెన్నూరు మండలంలోని ఆయన హజ్ హౌస్ ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన హజ్ హౌస ముందు సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన భవనం అనే ఉద్దేశంతో ఇంత వరకు సిబ్బంది, నీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయకుండా పవిత్రమైన హజ్ హౌస భవనాన్ని బూత్ బంగ్లా లాగా తయారు చేశారన్నారు. ఇప్పుడు ఆ భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది దీనికి బాధ్యులు ఎవరు అని ప్రశ్నించారు. రూ. 28 కోట్ల ప్రజాధనం వృధా చేశారు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అలాగే ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చలనం లేదు గుర్తుంచుకో జగన్ మంది మంది నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు ఆ అల్లాహ్ ఆగ్రహాన్ని గురైతే నీ పరిస్థితి అంతే అన్నారు.



## మచిలీపట్నం పసుపుమయం



టీడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మచిలీపట్నం పర్యటన నేపథ్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం చంద్రబాబు బహిరంగ సభలో ప్రసంగించారు. టీడిపి శ్రేణులు నగరాన్ని స్వాగత బ్యానర్లతో ముంచెత్తారు. నగర ముఖ ద్వారం మూడు స్థంబాల సెంటరు మొదలుకొని చంద్రబాబు పర్యటించే రహదారులు పసుపుమయం చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దేశ సర్వోన్నత న్యాయస్థానంలో మంగళవారం అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ముందస్తు విచారణకు పట్టుబడిన ఓ న్యాయవాదిపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) అసహనం వ్యక్తం చేశారు. నా అధికారుల జోలికి రావద్దూ అంటూ హెచ్చరించారు.

- డి.వై చంద్రచూడ్, జస్టిస్



# మిలిటరీ స్టేషన్‌పై 'సోదర దాడి'

## నలుగురు జవాన్ల మృతి : భటిండాలో ఘటన

పంజాబ్‌లోని భటిండా మిలిటరీ స్టేషన్‌లో బుధవారం ఉదయం జరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మరణించారు. రాష్ట్ర పోలీసులు దీనిని "సహోదర హత్య"గా అభివర్ణించారు. పంజాబ్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్‌పిఎస్ పర్మార్ పిటిఐకి ఫోన్‌లో మాట్లాడుతూ, 'ఇది ఉగ్రవాద దాడి కాదు, బయటి నుంచి ప్రేరేపితమైన దాడి కాదు. ఇది సోదరుల హత్య" అని అన్నారు. అంతకుముందు, తెల్లవారుజామున 4:35 గంటలకు కాల్పుల ఘటన తర్వాత క్విక్ రియాక్షన్ టీమ్‌లను సక్రియం చేసినట్లు ఆర్మీ తెలిపింది. 'భటిండా మిలిటరీ స్టేషన్‌లో తెల్లవారుజామున 04:35 గంటల ప్రాంతంలో కాల్పుల సంఘటన జరిగింది. త్వరిత ప్రతిచర్య బృందాలు సక్రియం చేయబడ్డాయి. ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సీలు చేశా'రని ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. నలుగురి ప్రాణనష్టం నమోదైంది. మరిన్ని వివరాలు నిర్ధారించాల్సి ఉందని అది పేర్కొంది. మూలాల ప్రకారం, అధికారుల మెస్ లోపల కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. మిలటరీ స్టేషన్ వెలుపల ఒక పోలీసు బృందం వేచి ఉందని, ఆర్మీ వారి ప్రవేశానికి ఇంకా అనుమతి ఇవ్వలేదని భటిండా సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ జి.ఎస్ ఖురానా తెలిపారు.



ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, రెండు రోజుల క్రితం స్టేషన్‌లోని ఆర్టిలరీ యూనిట్ నుంచి కొన్ని ఆయుధాలు మాయమైనట్లు వర్గాలు తెలిపాయి. తప్పిపోయిన ఈ ఆయుధాల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాల్పులకు తెగబడిన వ్యక్తి మామూలు దుస్తులు ధరించివున్నాడని, స్టేషన్ నుంచి ఒక రైఫిల్ మిస్ అయిందని తెలుస్తోంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న సౌత్ వెస్టన్ కమాండ్ అధికార పరిధిలోకి వచ్చే 10 కార్ప్స్ ప్రధాన కార్యాలయం అయినందున భటిండాలో సైనిక సంస్థాపన చాలా కీలకమైనది. మిలిటరీ స్టేషన్ చండీగఢ్-ఫజిల్కా స్ట్రెచ్‌లో జాతీయ రహదారి-7 వెంబడి రాజస్థాన్‌కు దారి తీస్తుంది.

# కర్ణాటక కమలంలో కారాలు మిరియాలు





కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన తరువాత బీజేపీలో కలకలం మొదలైంది. లక్ష్మణ్ సవాది నిష్క్రమించారు. జగదీష్ షెట్టర్ నడ్డాను కలుసుకున్నారు. బీజేపీలో పెరుగుతున్న నిరాశ మధ్య, కర్ణాటక మాజీ డిప్యూటీ సీఎం లక్ష్మణ్ సవాడి (ఎల్)ను తనవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని సమాచారం. సీనియర్ నేతలు రాజీనామా చేయాలని భావిస్తున్నారని న్యూస్ 18 సీటీ రవిని అడిగినప్పుడు, ఇది ప్రతి పార్టీలో జరుగుతుందని బీజేపీ ప్రధాన కార్యదర్శి అన్నారు. పార్టీకి కొంత సమయం పట్టినా ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎంపిక చేశారని అన్నారు. కర్ణాటక ఎన్నికలు 2023 కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో సమావేశం కానున్నారు. రాబోయే రాష్ట్ర ఎన్నికలకు అభ్యర్థుల మొదటి జాబితా విడుదల తర్వాత పార్టీలో నిరాశ కొనసాగుతోంది. మే 10న జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు టిక్కెట్లు ఖరారు చేసేందుకు సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్న బిఎస్ యడియూరప్పను ఇప్పటికే కలిశానని మాజీ సిఎం తెలిపారు. షెట్టర్ మాట్లాడుతూ.. రెండేళ్లుగా హోదా లేకుండానే పార్టీలో ఉన్నారన్నారు. "నేను ఎలాంటి అధికారం లేకుండా పార్టీని నిర్వహించాను. మన మంత్రుల ద్వారా ఎన్నో పనులు చేశాను. ఎలాంటి కారణం చెప్పకుండానే రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నాను. అయితే మీరు రాజకీయాల నుంచి గౌరవంగా వెళ్లిపోవాలని నా అభిప్రాయం, ఇలా కాకుండా (టికెట్ నిరాకరించడం ద్వారా)" అని మాజీ సిఎం అన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం యడ్యూరప్ప గత వారం నుంచి ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైతో కలిసి ఢిల్లీలో సమావేశమయ్యారు. అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించకముందే బెంగళూరుకు తిరిగి రావడంతో యడ్యూరప్ప పార్టీపై అసంతృప్తితో ఉన్నారనే ఊహాగానాలు కూడా వచ్చాయి.

## ఖర్గేతో నితిన్, తేజస్విని సమావేశం



ఖర్గేతో నితిశ్, తేజస్విని సమావేశం

న్యూఢిల్లీ - న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, జే.డీ(యూ) అధ్యక్షుడు రాజీవ్ రంజన్ సింగ్‌లతో బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ భేటీ అయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్షాల ఐక్యత చర్చల మధ్య ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరిగింది.

## ఢిల్లీ లిక్కర్ కేసు : విజయ్ నాయర్ బెయిల్ పిటిషన్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌చార్జి విజయ్ నాయర్ దాఖలు చేసుకున్న బెయిల్ అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ హైకోర్టు బుధవారం నాడు నోటీసులు పంపింది. తదుపరి విచారణ తేదీని మే 19వ తేదీకి వాయిదా వేసింది. ఆప్‌తో ఉన్న రాజకీయ అనుబంధం కారణంగానే తనను బలిపశువును చేశారని బెయిలు పిటిషన్‌లో నాయర్ కోర్టుకు విన్నవించారు. గత ఫిబ్రవరిలో నాయర్, మరికొందరి బెయిల్ అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. మనీ



లాండరింగ్‌లోని సెక్షన్ 3 కింద నిందితులపై చేసిన అభియోగాలు చాలా తీవ్రమైనవని, కేసు విచారణ దశలో ఉన్నందున ఈ సమయంలో బెయిలుపై విడుదల చేయలేమని విచారణ కోర్టు స్పష్టం చేసింది. సెషన్స్ కోర్టు తీర్పుపై హైకోర్టును నాయర్ ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ దినేష్ కుమార్ శర్మతో కూడిన ధర్మాసనం బుధవారంనాడు విచారణ చేపట్టింది. దీనిపై ఈడీ వివరణ కోరుతూ నోటీసులు పంపింది.

## ఢిల్లీ- అజ్మీర్ వందేభారత్ ప్రారంభం

రాజస్థాన్ మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును శ్రీ మోదీ ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 12న అజ్మీర్-ఢిల్లీ కాంట్‌ను జెండా ఊపి ప్రారంభించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హై-రైజ్ ఓవర్‌హెడ్ ఎలక్ట్రిక్ (ఓహెచ్‌ఈ) భూభాగంలో ప్రపంచంలోని మొట్టమొదటి సెమీ-హై-స్పీడ్ ప్యాసింజర్ రైలు. ప్రారంభ రైలు జైపూర్-ఢిల్లీ కాంట్ మధ్య నడుస్తుంది.

## తీర్పు సిద్ధం కాకుండా ముగింపు భాగాన్ని చెప్పలేం

తీర్పు పూర్తి పాఠాన్ని సిద్ధం చేయకుండా లేదా నిర్దేశించకుండా ఒక న్యాయ అధికారి బహిరంగ కోర్టులో తీర్పు ముగింపు భాగాన్ని ఉచ్చరించలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. తీర్పును సిద్ధం చేయకుండానే కేసు ఫలితాన్ని ప్రకటించినందుకు దోషిగా తేలిన కర్ణాటకలోని ట్రయల్ కోర్టు న్యాయమూర్తిని తొలగించాలని కూడా అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

## రూ.7.29 కోట్ల పరిహారం : రసాయన కంపెనీకి వినియోగదారుల కమిషన్

2015లో నవీ ముంబైలోని ప్లాంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక రసాయన కంపెనీకి రూ.7.29 కోట్ల పరిహారం చెల్లించాలని థానే అదనపు జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ బీమా కంపెనీని ఆదేశించింది. కమిషన్ ప్రెసిడెంట్ రవీంద్ర పి నాగ్రే, మార్చి 21న జారీ చేసిన ఉత్తర్వులో, వ్యతిరేక పక్షం, ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, నిర్లక్ష్యం, సేవలో లోపం, అన్యాయమైన వ్యాపార అభ్యాసానికి పాల్పడినట్లు పేర్కొంది. బుధవారం ఉత్తర్వుల కాపీని అందుబాటులోకి తెచ్చారు.

## చెన్నై నుంచి వెయ్యి ప్రత్యేక బస్సులు

తమిళ సంవత్సరాది, రంజాన్ పండుగల సందర్భంగా అదనంగా 1,000 బస్సులు నడపాలని రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. పండుగలు, వరుస సెలవులు వచ్చిన సమయంలో నగరవాసులు కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు వెళుతుంటారు. వారి సౌకర్యార్థం రోజువారీ నడుపుతున్న బస్సులతో పాటు అదనపు బస్సులు నడుపుతుంటారు. ఈ నేపథ్యంలో, తమిళ సంవత్సరాది ఈ నెల 14వ తేది శుక్రవారం రానుండగా, మరుసటి రోజు శని, ఆదివారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో నగరవాసులు స్వగ్రామాలకు వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆ రోజు నడిపే బస్సుల కన్నా అదనంగా 500 బస్సులు నగరం నుంచి వివిధ జిల్లాలకు నడపాలని నిర్ణయించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పుతిన్ విపరీతమైన తలనొప్పి, కంటిచూపు మందగించడం, తరచూ నాలుక తిమ్మిరిగా మారడంవంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ఈ లక్షణాలపై వైద్యులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పుతిన్ కుడి చేయి, కాలు స్పర్శ కోల్పోవడంతో ఆయనకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.



# వైమానిక దాడులు: వందలాది మంది మృతి

## మయన్మార్ సైనిక ప్రభుత్వం ఘాతుకం



యాంగాన్ - సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమావేశమైన జనంపై ఒక్కసారిగా సైనికులు వైమానిక దాడులకు దిగడంతో కనీసం వందమంది మరణించారు. ఈ ఘాతుకం మంగళవారం జరిగింది. ఆగ్నేయాసియా దేశమైన సెంట్రల్ మయన్మార్‌లోని డజన్ల కొద్దీ గ్రామస్థులు వైమానిక దాడిలో మరణించారని సాక్షులు, స్వతంత్ర మీడియా నివేదికలు తెలిపాయి. మంగళవారం మయన్మార్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో అనేక మంది చిన్నారులు సహా 100 మంది మరణించారని, ఆర్మీ పాలన వ్యతిరేకులు నిర్వహించిన వేడుకకు హాజరైనట్లు సాక్షి, స్థానిక ప్రజాస్వామ్యవాదులు, స్వతంత్ర మీడియా సభ్యుడు తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ఆంగ్‌సాన్ సూకీ ప్రభుత్వాన్ని 2021 ఫిబ్రవరిలో కూలదోసి అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రారంభమైన సైనిక పాలనకు వ్యతిరేకంగా వ్యక్తమవుతున్న సాయుధ పోరాటాన్ని ఎదుర్కోవడానికి సైన్యం ఎక్కువగా వైమానిక దాడులకు పాల్పడుతోంది. అప్పటి నుంచి దాదాపు 3,000 మందికి పైగా పౌరులు భద్రతా దళాలచే చంపబడ్డారని అంచనా. సగయింగ్ ప్రాంతంలోని కాన్బాలు టౌన్‌షిప్‌లోని పజిగి గ్రామం వెలుపల దేశ ప్రతిపక్ష ఉద్యమం స్థానిక కార్యాలయం ప్రారంభోత్సవం కోసం ఉదయం 8 గంటలకు గుమిగూడిన ప్రజల గుంపుపై ఫైటర్ జెట్ నేరుగా బాంబులు పడవేసినట్లు ప్రత్యక్షసాక్షి అసోసియేటెడ్ ప్రెస్‌తో చెప్పారు. ఈ ప్రాంతం దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన మాండలేకి ఉత్తరాన 110 కిలోమీటర్లు (70 మైళ్ళు) దూరంలో ఉంది. సుమారు అరగంట తరువాత, ఒక హెలికాప్టర్ కనిపించింది మరియు సైట్‌లో కాల్పులు జరిపింది. అధికారుల శిక్షకు భయపడినందున గుర్తించవద్దని కోరిన సాక్షి చెప్పారు. తరువాత మరో హెలికాప్టర్ దాడులకు దిగింది. ప్రాథమిక నివేదికలు మృతుల సంఖ్యను దాదాపు 50గా పేర్కొన్నాయి, అయితే స్వతంత్ర మీడియా నివేదించిన తర్వాత దాని సంఖ్య 100కి పెరిగింది. దాడికి సంబంధించిన వివరాలను స్వతంత్రంగా నిర్ధారించడం అసాధ్యం ఎందుకంటే రిపోర్టింగ్ సైనిక ప్రభుత్వంచే పరిమితం చేయబడింది.

## మైగ్రెంట్ సెంటర్ ఫైర్: మెక్సికో అధికారులపై క్రిమినల్ విచారణ

మెక్సికో సిటీ- గత నెలలో డిటెన్షన్ సెంటర్‌లో 40 మంది వలసదారులు మరణించిన అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నందున మెక్సికన్ ప్రాసిక్యూటర్లు టాప్ ఇమ్మిగ్రేషన్ అధికారులపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించారని అటార్నీ జనరల్ కార్యాలయం మంగళవారం తెలిపింది. మెక్సికో నేషనల్ మైగ్రేషన్ ఇన్‌స్టిట్యూట్ అధిపతి ఫ్రాన్సిస్కో గార్డునో, అగ్నిప్రమాదం సంభవించిన ఉత్తర రాష్ట్రమైన చివావాలో ఏజెన్సీ అగ్ర ప్రతినిధి సాల్వడార్ గొంజాలెజ్ కూడా ఉన్నారని ఈ విషయం తెలిసిన రెండు వర్గాలు తెలిపాయి. దీనిపై వివరాలు అందించేందుకు గొంజాలెజ్ ముందుకు రాలేదు. కాకపోతే విచారణకు సహకరిస్తానని, బాధితులను ఆదుకుంటానని గొంజాలెజ్ చెప్పారు.

## గూగుల్‌కు దక్షిణ కొరియా జరిమానా




దక్షిణ కొరియా యాంటీట్రస్ట్ రెగ్యులేటర్, కొరియన్ మొబైల్ గేమింగ్ యాప్ మార్కెట్‌లో దాని ఆధిపత్యాన్ని పటిష్టం చేసే లక్ష్యంతో అన్యాయమైన వ్యాపార పద్ధతుల కోసం గూగుల్, దాని ప్రాంతీయ అయుధాలకు 31.8 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. ఫెయిర్ ట్రేడ్ కమీషన్ కోసం గూగుల్ దక్షిణ కొరియా మొబైల్ గేమ్ కంపెనీలతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుందని ఆరోపించింది. ప్రధాన స్వదేశీ యాప్ మార్కెట్ అయిన ఒన్ స్టోర్‌లో వారి కంటెంట్‌ను విడుదల చేయకుండా నిషేధించింది.

## ఇథియోపియాలో తుపాకీ పోరు

దేశంలోని రెండవ అతిపెద్ద రాష్ట్రంలో సామూహిక వీధి నిరసనలు, స్థానిక పోలీసులు, ఫెడరల్ మిలిటరీ మధ్య సాయుధ ఘర్షణలతో పాటు ఇద్దరు సహాయక సిబ్బందిని కాల్చి చంపారు. దేశంలోని 11 రాష్ట్రాల ప్రాంతీయ భద్రతా బలగాలను కేంద్రీకరించే చర్య తర్వాత ఇథియోపియాలోని రెండో అతిపెద్ద ప్రాంతమైన అమ్హారాలోని కొన్ని ప్రాంతాలను తుపాకీ పోరాటాలు, సామూహిక నిరసనలు చుట్టుముట్టాయి. ఫెడరల్ ప్రభుత్వం గత గురువారం "బలమైన కేంద్రీకృత సైన్యం" నిర్మాణం కోసం ఈ విధానాన్ని ప్రకటించింది. అమ్హారాలోని అనేక పట్టణాల ప్రజలు నిరసనలతో ప్రతిస్పందించారు, అయితే ప్రాంతం భద్రతా దళాల్లోని కొన్ని యూనిట్లు నిరాయుధులను చేయడానికి నిరాకరించాయి. ఫెడరల్ మిలిటరీతో ఘర్షణ పడ్డాయి.

## మోదీకి జెలెన్స్కీ లేఖ

కైవ్ - న్యూఢిల్లీతో మరింత దృఢమైన, సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే కైవ్ కోరికను ఉక్రెయిన్ మొదటి ఉప విదేశాంగ మంత్రి ఎమిన్ ఝపరోవా తన భారతీయ సంభాషణకర్తలకు తెలియజేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. మంగళవారం జరిగిన సమావేశంలో



విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖికి ఝపరోవా లేఖ అందజేశారు.

## నెదర్లాండ్స్‌లో మాక్రాన్‌కు నిరసన




ది హేగ్ - ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు నెదర్లాండ్ పర్యటన సందర్భంగా మంగళవారం నిరసనకారుల ప్రదర్శనతో తీవ్ర అవమానం ఎదురైనట్లయింది. నెదర్లాండ్స్ హేగ్‌లో గల ఒక థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొంటున్నపుడు ఈ నిరసన ఎదురైంది. ఐరోపా భవిష్యత్తుపై తన దృష్టిని వివరిస్తున్నప్పుడు 'హింస, హిపోక్రసీ అధ్యక్షుడు" అని రాసి ఉన్న బ్యానర్‌ను నిరసనకారులు ప్రదర్శించారు. మాక్రాన్ చేసిన ప్రసంగాన్ని నిరసనకారులు అడ్డుకున్నారు. ఎన్నికల ప్రక్రియను గౌరవించని వారు, ఎన్నికైన నాయకులు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేశారని ఫ్రెంచ్ అధ్యక్షుడిని విమర్శించారు . నెదర్లాండ్స్‌కు రాష్ట్ర పర్యటన ప్రారంభంలో యూరోపియన్ సార్వభౌమాధికారంపై ప్రసంగం చేయాల్సిన మాక్రాన్, ఫ్రెంచ్ కార్మికులు పదవీ విరమణ చేసే వయస్సును పెంచడం ద్వారా రూపొందించిన పెన్షన్ చట్టానికి వ్యతిరేకంగా స్వదేశంలో కొన్ని వారాల నుంచి ఆయన ఉద్రిక్త నిరసనలను ఎదుర్కొంటున్నారు.

## మరింత తగ్గిన భారత్ వృద్ధి రేటు అంచనా

వాషింగ్టన్ - ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి అంచనాను అంతకుముందు 6.1 శాతం నుంచి 5.9 శాతానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మంగళవారం తగ్గించింది. అయినప్పటికీ భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుంది. తన వార్షిక వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు) అంచనాను ఈ ఏడాది జనవరిలో అంచనా వేసిన 6.8 శాతం నుంచి 6.3 శాతానికి తగ్గించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 5.9 శాతం వృద్ధి రేటు అంతకు ముందు సంవత్సరంలో అంచనా వేసిన 6.8 శాతంతో పోలిస్తే 0.9 శాతం తక్కువ.

## సిక్కు వ్యతిరేక హింస మారణహోమమే: కాలిఫోర్నియా అసెంబ్లీ



వాషింగ్టన్ - భారతదేశంలో 1984 సిక్కు వ్యతిరేక హింసను మారణ హోమమేనని అధికారికంగా గుర్తించి, ఖండించాలని కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీ యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్‌ను కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర అసెంబ్లీకి తొలిసారిగా ఎన్నికైన సిక్కు సభ్యురాలు జస్మీత్ కౌర్ బైన్స్ ఈ తీర్మానాన్ని మార్చి 22న ప్రవేశపెట్టారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనికి అసెంబ్లీ సభ్యుడు కార్లోస్ విల్లపుడువా సహ స్పాన్సర్ చేశారు. ఇతర హిందూ సభ్యుడు యాష్ కల్రా కూడా అనుకూలంగా ఓటు వేశారు

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

బ్యాగ్స్ వాడకం కూడా మీ లైఫ్‌స్టైల్‌కి ప్రతిరూపం. ఉదాహరణకు మీరు జర్నీ చేసేటప్పుడు మీరు డిజైనర్ బ్యాగ్ వాడితే బాగోదు. అందుకే ఎప్పుడు ఏ పర్స్, ఏ బ్యాగ్ వాడాలో తెలుసుకోండి.



న్యూ ట్రెండ్

## ట్రెండీ ట్రెండీ.. హ్యాండ్‌బ్యాగ్‌లు

ప్రతి అమ్మాయికి హ్యాండ్‌బ్యాగ్ నిత్యావసరం అయింది. అందుకే హ్యాండ్‌బ్యాగ్ కూడా ట్రెండీగా ఉండాలనుకుంటున్నారు ఈ తరం యువతులు. అయితే, దీన్ని సౌకర్యంగా ఉండేలా ఎలా ఎంచుకోవాలంటే బ్యాగుని ఎంచుకునేటప్పుడు కంటికింపుగా కనిపించడమే కాదు దాని నాణ్యతా చూసుకోవాలి. మీ అవసరాన్నీ దృష్టిలో పెట్టుకుని ఎంచుకోవాలి. అందరికీ ఒకే తరహా బ్యాగులు నప్పకపోవచ్చు. మీ శరీరాకృతికి సరిపోయే రకాన్ని ఎంచుకోవడం మేలు. ఉదాహరణకు మీరు సన్నగా, పొడవుగా ఉంటే పెద్ద పెద్ద స్ట్రాప్‌లు, స్లింగ్ రకాల జోలికి పోవద్దు. టోటే, బెర్ముడా హెూబో, క్లచ్ రకాలు బాగుంటాయి. ఎత్తు తక్కువగా ఉన్నవారికి ఓవర్‌సైజ్ బ్యాగులు అంతగా నప్పవు. మీడియం రకాల్ని ఎంచుకోవాలి. సాచెల్, హెూబో, టోటే, క్రాస్‌బాడీ రకాలు నప్పుతాయి.

## కోటా డోరియా.. అందమే వేరయా...

రాజస్థాన్‌కి కోటా డోరియా చీరలు నేటికీ సంప్రదాయ మగ్గాల మీద తయారవుతున్నాయి. ఈ చేనేత చీరలు మృదువుగా, తేలికగా, సౌకర్యవంతంగా ఉంటాయి. స్టైల్‌గా, సింపుల్‌గా కనిపించాలనుకునే మహిళలు నిస్సందేహంగా ఈ రంగురంగుల కోటా డోరియా చీరలను ఎంచుకోవచ్చు. ప్రారంభంలో కోటా డోరియా చీరలు, చున్నీలకే పరిమితమైనా, ఇప్పుడు ఈ ఫ్యాబ్రిక్‌తో డ్రెస్సెస్, స్కార్ఫ్స్, టాప్స్ కూడా తయారవుతున్నాయి. కాబట్టి వెరైటీ కోసం వేర్వేరు కోటా డోరియా దుస్తులు ధరిస్తూ ఉండాలి. యాంటిక్ లేదా ఉడెన్ జ్యువెలరీ కోటా డోరియా చీరలకు చక్కగా సూటవుతుంది. డిజైనర్ వేర్ లుక్ కలిగి ఉండే, ఎంబ్రాయిడరీ, డిజిటల్ ప్రింట్లతో కూడిన కోటా డోరియా చీరలూ ఉంటాయి. వీటిని ప్రత్యేకమైన ఈవినింగ్ పార్టీల కోసం ఎంచుకోవచ్చు. కోటా డోరియా చీరలకు కాంట్రాస్ట్ బ్లౌజులు బాగుంటాయి. బోట్ నెక్, వైడ్ నెక్‌లతో బ్లౌజులను డిజైన్ చేయించుకుంటే, కోటా చీరలకు చక్కగా నప్పుతాయి.



# చదువు

ఈపీఎఫ్‌వోలో ఉద్యోగాల ఆన్‌లైన్ దరఖాస్తు కోసం
వెబ్‌సైట్: https://www.epfindia.gov.in

## జర్నలిజంలో అవకాశాలు అద్భుతం

జర్నలిజం, మీడియా కోర్సుల్లో చేరడానికి విద్యా నేపథ్యంతో సంబంధం లేదు. ఒకప్పుడు ఎక్కువగా బీఏ, ఎంఏ, భాషాశాస్త్రాలు చదివినవారే మీడియాలో ఎక్కువమంది ఉండేవారు. ప్రస్తుతం బీటెక్, బీఎస్సీ నేపథ్యంతో ఈ రంగంలో ప్రవేశిస్తోన్నవారి సంఖ్య బాగా పెరుగుతోంది. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్ తర్వాత జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ కోర్సులు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలోనే చదువుకోవచ్చు. అయితే అన్ని చోట్లా ఇవి అందుబాటులో లేవు. పీజీ స్థాయిలో మాత్రం దాదాపు విశ్వవిద్యాలయాలన్నీ మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (ఎంసీజే), జర్నలిజం అండ్ పబ్లిక్ రిలేషన్స్... తదితర పేర్లతో కోర్సులు అందిస్తున్నాయి. యూజీలో చదువుకున్న సబ్జెక్టులు/ గ్రూపులతో సంబంధం లేకుండా వీటిలో ఎవరైనా చేరవచ్చు. కొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ సంస్థలూ యూజీ, పీజీ కోర్సులు అందిస్తున్నాయి. మీడియా సంస్థల్లోనే కాకుండా.. ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో పీఆర్వోలుగా, ప్రైవేటు సంస్థల్లో కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగాల్లో మేనేజర్లుగా రాణించవచ్చు. ప్రింట్ మీడియా సంస్థలు, వార్తా ఛానెళ్లు ప్రత్యేకంగా వెబ్‌సైట్లు, యాప్‌లను తీసుకొచ్చాయి. ఇవేకాకుండా పేరొందిన మీడియా సంస్థలెన్నో ప్రాంతీయ భాషల్లోనూ వెబ్‌సైట్లు నడుపుతున్నాయి.



సమాచారం

## ఏపీ ఆర్‌జేసీ సెట్-2023 ప్రవేశాలకు నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 10 గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ (ఆంగ్ల మాధ్యమం) మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీ ఆర్‌జేసీ సెట్- 2023 నోటిఫికేషన్ విడుదలైంది.
మొత్తం సీట్లు: 1,149.
అర్హత: 2023 ఏప్రిల్‌లో జరుగనున్న పదోతరగతి పరీక్షలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణత. ఎంపిక: ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు. రిజర్వేషన్, స్పెషల్‌కేటగిరీ, స్థానికత ఆధారంగా. దరఖాస్తు ఫీజు: రూ.300. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24.04.2023.హాల్‌టికెట్ జారీ తేదీ: 12.05.2023. ప్రవేశ పరీక్ష తేదీ: 20.05.2023. ఫలితాల ప్రకటన: 08.06.2023.కౌన్సెలింగ్: 12.06.2023 నుంచి 28.06.2023 వరకు. వెబ్‌సైట్: https://aprs.apcfss.in/indexinter.jsp

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



'నేనెలా కనిపిస్తాను అనే దానికంటే నా పాత్రకు తగినట్లు ఉండేందుకు ప్రయత్నించాను. పక్కింటి అమ్మాయిలా కనిపించగలను. ఆధునిక యువతిగా మెప్పించగలను. నాలో దైవభక్తి ఎక్కువగా లేదు గానీ మనల్ని ఏదో బలమైన శక్తి నడిపిస్తుందని నమ్ముతుంటా.' -పూజాహెగ్డే





**14** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం శాకుంతలం ఏప్రిల్ 14న థియేటర్లలో సందడి చేయనుంది.

## వరుణ్‌ధావన్, జాన్వీ కపూర్ మరోసారి

వరుణ్‌ధావన్, జాన్వీ కపూర్ 'బవాల్' చిత్రంతో తొలిసారి కలిసి నటిస్తున్నారు. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే మరో చిత్రంలో జంటగా నటించడానికి సిద్ధమయ్యారు ఈ ఇద్దరూ. తమిళంలో విజయం సాధించిన 'థెరీ' రీమేక్‌లో ఈ ఇద్దరూ నటించనున్నట్లు మంగళవారం సినీవర్గాలు ప్రకటించాయి. అట్లీ దర్శకత్వం వహించిన చిత్రమిది. అయితే ఈ హిందీ రీమేక్‌ని అట్లీ నిర్మాత మాత్రమే దర్శకుడు ఎవరనే విషయం ప్రకటించలేదు. నితీష్ తివారి తెరకెక్కిస్తున్న 'బవాల్' ఓ ఆసక్తికర కథతో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో హిస్టరీ ఉపాధ్యాయుడి పాత్రలో కనిపించనున్నాడు వరుణ్. ప్రస్తుతం సమంత కీలక పాత్రను పోషించిన 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నాడు వరుణ్.



## ఉదారత చాటుకున్న లారెన్స్.. 150 మంది చిన్నారుల దత్తత

ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు, నటుడు రాఘవ లారెన్స్ మరోసారి ఉదారత చాటుకున్నారు. లారెన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే ఎంతోమంది చిన్నారులకు సాయం చేసిన ఆయన ఇప్పుడు 150 మందిని దత్తత తీసుకున్నారు. వారికి నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తానన్నారు. సినీ ప్రేక్షకులు, తన అభిమానుల ఆశీస్సులు కోరారు. 'రుద్రన్' ఆడియో విడుదల కార్యక్రమంలో ఆ చిన్నారులతో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు. లారెన్స్‌ది గొప్ప మనసంటూ పలువురు ఫ్యాన్స్, నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. గుండె సమస్య ఉన్న దాదాపు 141 మంది చిన్నారులకు శస్త్ర చికిత్స చేయించిన సంగతి తెలిసిందే. ఆర్థిక సమస్య కారణంగా చదువుకు దూరమవుతున్నా, ఎవరికైనా హార్ట్ సర్జరీ చేయాల్సిన అవసరం ఏర్పడినా లారెన్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## వరల్డ్ కప్ కోసం 20 మంది షార్ట్ లిస్ట్!

వరల్డ్ కప్ సన్నద్ధత కోసం బీసీసీఐ 20 మంది ఆటగాళ్లను షార్ట్ లిస్ట్ చేసిన విషయం తెలిసిందే. టాప్ ప్లేయర్స్ విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉండడం టీమిండియాకు కలిసిరానుంది. ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ ఆసీస్ సిరీస్‌లో అదరగొట్టారు. షమీ, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్ రూపంలో అద్భుతమైన బౌలర్లు ఉన్నారు. సొంతగడ్డపై రోహిత్ సేన ట్రోఫీ నెగ్గుతుందా? మూడోసారి వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలుస్తుందా? అనేది మరికొన్ని రోజుల్లో తెలియనుంది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

పంజాబ్ X గుజరాత్
మొహాలీ–రా.7.30

# వరల్డ్ కప్ ఏర్పాట్లు షురూ ప్రధాన స్టేడియాలకు కొత్త కళ



ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్న క్రికెట్ ఫ్యాన్స్ వన్డే వరల్డ్ కప్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మెగా సమరానికి మరో ఆరు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. దాంతో, ఐదు ప్రధాన స్టేడియాలకు మరమ్మతులు చేసి, వాటికి కొత్త కళ తెచ్చేందుకు బీసీసీఐ ఏర్పాట్లు మొదలుపెట్టింది. అందుకోసం భారీ మొత్తంలో రూ. 502.92 కోట్లు ఖర్చు చేయనుంది. ఇంతకు ఆ ఐదు స్టేడియాలు ఏవంటే..? ఢిల్లీ స్టేడియం, వాంఖడే(ముంబై), మొహాలీ (పంజాబ్), రాజీవ్ గాంధీ(హైదరాబాద్), ఈడెన్స్ గార్డెన్( కోల్‌కతా). ఈడెన్స్ గార్డెన్ మైదానాన్ని రూ. 117.17 కోట్లతో రిపేర్ చేయనున్నారు. ఢిల్లీ స్టేడియం మరమ్మతుల కోసం రూ. 100 కోట్లు. హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియాన్ని ముస్తాబు చేయడం కోసం రూ.117.7 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. పంజాబ్‌లోని మొహాలీ స్టేడియం మరమ్మతు కోసం రూ.79.46 కోట్లు, ముంబైలోని వాంఖడే మైదానాన్ని సుందరీకరించేందుకు రూ.78.82 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది అక్టోబర్ - నవంబర్ మధ్యలో వన్డే వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ఇప్పటికే టీమిండియా, ఆస్ట్రేలియాతో సహా తొమ్మిది జట్లు క్వాలిఫై అయ్యాయి. 2011లో స్వదేశంలో విశ్వ విజేతగా నిలిచిన భారత్ ఈసారి కప్పు కొట్టాలనే పట్టుదలతో ఉంది.

# తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు, ఎన్టీఆర్ కృషి మరువలేనిది: కాసాని

**తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి జిల్లాల వారీగా సభలు**
**పేదల కడుపు నింపి ప్రజల వద్దకే పాలనను ఎన్టీఆర్ తెస్తే..**
**రాష్ట్ర సంపదను పెంచింది చంద్రబాబు.**
**టీడిపి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేడర్ ప్రజల్లోకి తీసుకెళ్ల పార్టీని పటిష్టం చేయాలి.**
**కరీంనగర్ టీడీపీ శంఖారావం సభలో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



తెలుగుదేశం పార్టీ ఉన్నంత వరకు పేదల పక్షాన పోరాడుతూనే ఉందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారంకరీంనగర్ జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావ సభకు ఆయన



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, నీడ కల్పించాలనే ఉదాత్తమైన ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీ ఎన్టీరామారావు స్థాపించారని, 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి పేద బడుగు, బలహీనవర్గాల కోసం వినూతన పథకాలు ప్రవేశపట్టి అమలుపర్చారన్నారు. అందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారని ఆయన కొనియాడారు. ప్రతి ఇంట్లో కడుపునింపుకునే భాగ్యం పేదలకు లేకుండాపోవడం ఎన్టీఆర్ ఎంతగానో కలచివేసిందనే. అందుకే ఆ మహనీయుడు పేదల కడుపు నింపేదుకే ఈ పథకం తెచ్చారన్నారు. ఎన్టీఆర్ను ఇప్పటికీ పేదలు గుండెల్లో పెట్టుకుని కొలుస్తున్నారని



ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే బీసీ వర్గానికి చెందిన నాకు రాజకీయంగా అనేక అవకాశాలు వచ్చాయన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధే ఇప్పుడు ప్రతి పల్లెలో కనిపిస్తోందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీల భూమిక పోషిస్తుంద న్నారు.ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పార్టీ బలోపేతంతోపాటు పార్టీకి పూర్వవైవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకే జిల్లాల వారీగా సభలు నిర్వహించతలపెట్టినట్టు చెప్పారు. నూతంగా పార్టీలో చేరిన వారికి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు న్యాయం చేసిందన్నారు. పేద బడుగువర్గాల ప్రజలకు సామాజిక, రాజకీయ చైతన్యం, పరిపాలనలో ఎన్టీఆర్ భాగస్వామ్యం కల్పించారన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ 2020 ఐటి, ఆర్థిక సంస్కరణలతో రాష్ట్ర సంపద పెంచితే, నేటి పాలకులు మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ ప్రజాప్రతినిధుల చేతిలో అధికారం లేదని, కేవలం కొందరే రాజ్యాధికారం చేలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అధికారం రావాల్సిన అవసరం ఉందని, అది తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, జ్యోత్స్న మాట్లాడుతూ.. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదన్న వాళ్లకు పెద్ద ఎత్తున విజయవంతమైన ఖమ్మం బహిరంగ సభ, హైదరాబాద్లో పార్టీ 41వ ఆవిర్భావ సభలే సమాధానమన్నారు. తెలుగుదేశం చేసిన మంచి పనులను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని, మరలా నాటి సుపరిపాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వదాంతో తెలుగుదేశం పార్టీ సత్తాను ప్రత్యర్థి





పార్టీలకు చూపిస్తామని అన్నారు. సభకు కరీంనగర్ పార్లమెంట్ టిడిపి అబ్జర్వర్ వంచే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జైరాం చందర్, బిసి సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు అశోక్, ఐ టిడిపి అధ్యక్షుడు హరికృష్ణ, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, పార్లమెంటు అబ్జర్వర్లు కూరపాటి వెంకటేశ్వర్లు, అశోక్ గౌడ్, గుళ్ళపల్లి ఆనంద్, సంజయ్ కుమార్, రామచందర్ రావు, బండి పుల్లయ్య, రాష్ట్ర నాయకులు అట్లూరి సుబ్బరావు, బండారి వెంకటేష్, ఆరీఫ్, ముప్పిడి గోపాల్, అనూప్, మహిళా నాయకురాళ్లు షకీలా రెడ్డి, సూర్య దేవర లత, పద్మావతి, లీలావతి పద్మ, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ కి చెందిన 3 వేల మంది తెలుగుదేశం పార్టీలో చేరిక..**

కరీంనగర్ జిల్లా కు చెందిన బీఆర్ఎస్ నేత, ఏపీ ఫిషరీష్ బోర్డు మాజీ సభ్యుడు కనకయ్యతో పాటు బీఆర్ ఎస్, కాంగ్రేస్, బీజేపీ పార్టీలకు చెందిన 3 వేల మంది నాయకులు, కార్యకర్తలు టీటీడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసెంబ్లీ నియోజవర్గ కో-ఆర్డినేటర్లు కళ్యాడపు ఆగయ్య, ఎడ్ల వెంకటయ్య, బంగం అంజయ్య,పులి రాంబాబు గౌడ్,ఆవునూరి దయాకర్ రావు, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి బాణసంచా పేలుళ్ల ఘటనపై కాసాని దిగ్భ్రాంతి

ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం, చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిర్లక్ష్యంగా బాణాసంచా కాల్చడంతో అవి పేలి పక్కనే ఉన్న గుడిసెపై పడి అగ్నిప్రమాదం జరిగి అందులో ఉన్న సిలెండర్ పేలి ఇద్దరు వ్యక్తులు మరణించగా, 7 గురు తీవ్రంగా గాయపడడం పట్ల తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ప్రభుత్వ ఖర్చుతో వారు కోలుకునే వరకు వైద్య సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గాయపడిన వారికి సైతం రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, బాధితులైన కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం అందించాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నుంచి టిడిపిలోకి చేరికలు

గంగాధర కనకయ్య వారి సతీమణి గంగాధర శోభ మాజీ సర్పంచ్ గట్టుబూత్కూర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తిరిగి స్వంత గూటికి వేలాది మంది అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. గడ్డం రణధీర్రెడ్డి, కంకణాల రవీందర్రెడ్డి, మ్యాక రమేశ్, మంద నర్సయ్య, సదాశివరావు, మేకల మాధవి, 13వ డివిజన్, కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ నుండి రంగణవేని లక్ష్మణ్, పోతూరి చంద్రయ్య, చొప్పరి కవిత, నెల్లి కనకయ్య మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం బీఆర్ఎస్ నుండి 20 మంది చేరారు.



ఇంటి ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం లో భాగంగ దేవరకొండ నియోజకవర్గం, నేరెడుగొమ్ము మండలం పరిధిలో పెద్దమునిగల్ , పెర్వల గ్రామంలలో పార్టీలో సభ్యత నమోదు, పార్టీ బలోపేతానికి ,పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని నేరేడు మండల పార్టీ అధ్యక్షుడు కోత అమరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు . గ్రామం లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో పార్టీ సభ్యత్వం నమోదు చేయాలన్నారు.



హుజూర్ నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలం తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమం లో భాగంగా నాయకులకు గ్రామాల వారీగా సభ్యత్వ బుక్స్ అందించడం జరిగింది. మండల కోఆర్డినేటర్ నాగమల్లేశ్వరరావు సురేష్ చౌదరి తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజు మైనార్టీ సెల్ అధ్యక్షుడు నాగుల మేర . బ్రహ్మం . బాలాజీ . వెంకటేష్ పాల్గొన్నారు